Email : telanganaveenaofficial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..




epaper.telanganaveena.com 30 సోమవారం, డిసెంబర్ 2024 సంపుటి :2 సంచిక: 97 హైదరాబాద్ పేజీలు: 8 రూ.3/-

## ఉత్తర గాజాలోని ఆస్పత్రిపై

# ఇజ్రాయెల్ దాడి

డిసెంబర్ 29, తెలంగాణ వీణ

ఇజ్రాయెల్ రక్షణ దళాలు ఉత్తర గాజాలోని కమల్ అద్వాన్ ఆస్పత్రిపై దాడి చేశాయి. గాజా ఆరోగ్య మంత్రిత్వ శాఖ అధికారులు ఈ విషయాన్ని వెల్లడించారు. ఇజ్రాయెల్ దళాలు ఆస్పత్రిని లక్ష్యంగా చేసుకుని రోగులను అక్కడి నుంచి ఖాళీ చేయమని ఆదేశించాయి. ప్రత్యక్ష సాక్షుల ప్రకారం.. ఇజ్రాయెల్ సైనికులు ఆస్పత్రి సిబ్బందిని, రోగులను వారి దుస్తులు తీసివేయమని హుకుం జారీచేశారు. ఇజ్రాయెల్ బలగాల దాడిలో ఆస్పత్రిలోని కొన్ని భాగాలు నాశనమయ్యాయి. ఆస్పత్రి సర్జికల్ విభాగాలు, ల్యాబొరేటరీలు, ఎమర్జెన్సీ యూనిట్ మొత్తం కాలిపోయాయని ఆస్పత్రి అధికారులు చెప్పారు. దాంతో ఆస్పత్రిలో సేవలు నిలిచిపోయాయి. ఈ దాడి ప్రజల ఆరోగ్య సంరక్షణను తీవ్రంగా ప్రభావితం చేసింది. అయితే %×ఐఖీ% ఈ ఆరోపణలను ఖండించింది. కమల్ అద్వాన్ ఆస్పత్రి హమాస్ గ్రూపు స్థావరంగా ఉపయోగించబడుతోందని, అక్కడ ఉగ్రవాద కార్యకలాపాలు జరుగుతున్నాయని పేర్కొంది. నిఘా వేసిన తర్వాతే చర్యలు తీసుకున్నట్లు వెల్లడించింది. అయితే ఈ దాడికి, అగ్నిప్రమాదానికి ఎలాంటి సంబంధం లేదని %×ఐఖీ% స్పష్టంచేసింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఈ దాడిపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. %ఔనూ% ప్రకారం ఈ దాడి ఉత్తర గాజాలోని చివరి ప్రధాన ఆరోగ్య సదుపాయంలో కూడా సేవలు అందుబాటులో లేకుండా చేసింది. దాడి సమయంలో ఆస్పత్రిలో 60 మంది ఆరోగ్య కార్యకర్తలు, 25 మంది క్రిటికల్ పరిస్థితిలో ఉన్న రోగులు చికిత్స పొందుతున్నారని %ఔనూ% తెలిపింది.



## తండ్రీకొడుకులు ఇద్దరినీ ఇరికించేందుకే హరీశ్ రావు సిట్ కోరారు: మంత్రి కోమటిరెడ్డి

మామ, బావమరిదిపై కోపంతో హరీశ్ రావు విచారణ కోరారన్న మంత్రి

సీఎం విచారణకు ఆదేశించారని వెల్లడి

ఒకరో, ఇద్దరో జైలుకు వెళతారని వ్యాఖ్యలు

డిసెంబర్ 29, తెలంగాణ వీణ

ఓఆర్ఆర్ టోల్ లీజు అంశంలో కేసీఆర్, కేటీఆర్ లను ఇరికించేందుకే హరీశ్ రావు అసెంబ్లీలో సిటర్ కోరారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వ్యాఖ్యానించారు. మామ మీద కోపంతోనూ, బావమరిది మీద కోపంతోనో హరీశ్ రావు విచారణ కోరారని, సీఎం విచారణకు ఆదేశించారని వివరించారు. ఓఆర్ఆర్ అమ్ముకున్న వాళ్లపై విచారణకు జరుగుతుందని వెల్లడించారు. ఎన్నికలకు ముందు గత ప్రభుత్వం ఓఆర్ఆర్ ను రూ.7 వేల కోట్లకు అమ్ముకుందని ఆరోపించారు. ఇప్పటికే ఫార్ములా ఈ-కార్ రేసింగ్ కేసు నడుస్తోందని... ఇందులో ఒకరో, ఇద్దరో జైలుకు వెళతారని, ఓఆర్ఆర్ వ్యవహారంలోనూ జైలుకెళ్లడం ఖాయమని అన్నారు.



## సంక్రాంతి తర్వాత మహోద్యమమే..

### కాంగ్రెస్ ప్రభుత్వానికి కేంద్రమంత్రి బండి సంజయ్ అల్టిమేటం

డిసెంబర్ 29, తెలంగాణ వీణ

సంక్రాంతి లోపు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు మొత్తం చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కిషన్ రెడ్డి అధ్యక్షతన మహోద్యమం చేస్తామని అల్టిమేటం జారీ చేశారు. కరీంనగర్‌లో ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో బండి సంజయ్ మాట్లాడుతూ.. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు 2 లక్షల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.



## ల్యాండింగ్ గేర్ వైఫల్యంతోనే ప్రమాదం..

# 179 మంది మృతి



## రేవంత్‌రెడ్డి పాలనా వైఫల్యం వల్ల పోలీసులు

# నైపుణ్యాలు కోల్పోతున్నారు

డిసెంబర్ 29, తెలంగాణ వీణ



రేవంత్ రెడ్డి పాలనలో శాంతి భద్రతలు క్షీణించాయని, క్రైమ్ రేటు పెరిగిందని మాజీ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. రాష్ట్రంలో గతేడాదితో పోలిస్తే క్రైమ్ రేటు 22.5 శాతం పెరిగిందని తెలిపారు. మహిళలపై అత్యాచారాలు 28.94 శాతం పెరిగాయన్నారు. ఏడాదిలోనే 2,945 కేసులు అంటే.. సగటున రోజుకు 8 కేసులు నమోదవుతున్నాయని అన్నారు. 82 మంది మైనర్ బాలికలపై అఘాయిత్యాలు జరగడం సిగ్గుచేటు అని విమర్శించారు. మహిళలకు భద్రత కల్పించడంలో రేవంత్ సర్కార్ విఫలమైందని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో మహిళలకు భద్రత లేదని అన్నారు. హైదరాబాద్‌లోని అంబర్‌పేటలో నాలుగు నెలల క్రితం విశ్రాంత బ్యాంకు మేనేజర్ గంగారెడ్డి, ఆయన భార్య జంట హత్య, బీఆర్ఎస్ నాయకుడు శ్రీధర్ రెడ్డి హత్య కేసులో కూడా ఇప్పటివరకు కూడా ఎలాంటి చర్యలు తీసుకోలేదని హరీశ్‌రావు అన్నారు. రాష్ట్రంలో 163కి పైగా ప్రధాన కేసులు ఇప్పటికీ పరిష్కారం కాలేదని హరీశ్‌రావు తెలిపారు. రూ.10కోట్ల విలువైన ఆర్థిక మోసాలకు సంబంధించి రికవరీ జరగలేదని పేర్కొన్నారు. రాష్ట్రంలో నేరాల గుర్తింపు రేటు 31 శాతం ఉందని అన్నారు. ఇది బిహార్ (39 శాతం) వంటి రాష్ట్రాలతో పోటీపడే పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రజా భద్రత పూర్తిగా దిగజారిందని మాజీ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. హోం శాఖను కూడా నిర్వహిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి పాలనా వైఫల్యం వల్ల తెలంగాణ పోలీసులకు ఉన్న మంచి నైపుణ్యాన్ని, శక్తిని కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించడానికి సీఎం రేవంత్ రెడ్డే కారణమని చెప్పారు. ప్రజా భద్రత గురించి చర్యలు తీసుకోవాల్సిన ప్రభుత్వ పెద్దలు, కాంగ్రెస్ నేతలు, రాజకీయ దాడులకు పాల్పడటం దుర్మార్గమని మండిపడ్డారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే కేసులు పెడతారని, సోషల్‌మీడియాలో అభిప్రాయాలు వ్యక్తం చేస్తే వేధింపులకు గురిచేస్తారని, ఆఖరికి పేరు మరిచిపోతే కూడా కేసులు పెట్టి వేధిస్తారని విమర్శించారు. ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపులకు పోలీసులను వాడుకోకుండా ప్రజల భద్రత కోసం లా అండ్ ఆర్డర్ సంరక్షణ కోసం పోలీసు శాఖను వాడితే బాగుంటుందని హరీశ్‌రావు అన్నారు. రాష్ట్రంలో క్రైమ్ రేటు తగ్గించడానికి మెరుగైన లా అండ్ అర్డర్ నిర్వహించేందుకు ప్రభుత్వం సకాలంలో పోలీసు శాఖకు బడ్జెట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పోలీసు శాఖను బలోపేతం చేయాలని సూచించారు. చిల్లర రాజకీయాల కంటే ప్రజల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ప్రజలకు పోలీసులపై నమ్మకాన్ని పెంచాలని, వేగవంతమైన న్యాయాన్ని అందించాలని సూచించారు. అంతేకానీ ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకు ఉపయోగించుకోకూడదని చెప్పారు.

2

## పుతిన్ క్షమాపణతో సంతృప్తి చెందని అజర్ బైజాన్ అధ్యక్షుడు

డిసెంబర్ 29, తెలంగాణ వీణ

కజకిస్థాన్ లో కూలిపోయిన అజర్ బైజాన్ ఎయిర్ లైన్స్ విమానం

తమ నగరంలో పరిస్థితుల కారణంగానే విమానం కూలిపోయిందన్న పుతిన్

అజర్ బైజాన్ అధ్యక్షుడు అలియేవ్ కు క్షమాపణ

నేరాన్ని అంగీకరించాల్సిందేనంటూ అలియేవ్ స్పష్టీకరణ

గ్రోజ్నీ నగరంలోని పరిస్థితుల కారణంగా అజర్ బైజాన్ ఎయిర్ లైన్స్ విమానం కూలిపోవడం పట్ల రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ అజర్ బైజాన్ అధ్యక్షుడు ఇల్హామ్ అలియేవ్ కు క్షమాపణలు చెప్పడం తెలిసిందే. అయితే, పుతిన్ క్షమాపణల పట్ల అలియేవ్ ఏమాత్రం సంతృప్తి చెందినట్టు కనిపించడంలేదు.

రష్యా గడ్డపై నుంచి జరిగిన కాల్పుల కారణంగానే తమ విమానం కూలిపోయిందని ఆయన ఇవాళ ఆరోపించారు. ఈ ఘటన ప్రమాదవశాత్తు జరిగిందే అయినా, ఆ ప్రమాదానికి గల కారణాన్ని దాచేందుకు రష్యా ప్రయత్నించిందని అన్నారు. పైగా, ప్రమాద ఘటనపై తప్పుదారి పట్టించే కథనాలను ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. చేసిన తప్పును రష్యా అంగీకరించాల్సిందేనని అలియేవ్ స్పష్టం చేశారు.



Title Code : 12280
Email : telanganaveenaofficial@gmail.com
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..

# సంపాదకీయం

## నిరుద్యోగుల సమస్యలపై నోరు మెదపరేం?

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే విద్యారంగం భ్రష్టుపట్టిపోయింది. గురుకులాలు, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు కలుషితాహారం తిని ప్రాణాలు కోల్పోతున్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో గురుకులాల్లో సీటు రావటాన్ని గొప్పగా భావించిన తల్లిదండ్రులు ఇప్పుడు మాత్రం వాటి పేరు ఎత్తితేనే భయపడతున్నారు. రాష్ట్రంలో ఏదో ఒకచోట కలుషితాహారం వల్ల విద్యార్థులు అస్వస్థతకు గురవటం పరిపాటిగా మారింది.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నాణ్యమైన విద్య అందించటం వల్ల గురుకులాల విద్యార్థులు జాతీయ స్థాయి పరీక్షా పోటీల్లో విజయం సాధించారు. ఆ స్ఫూర్తిని రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా దెబ్బతీసింది. బడ్జెట్ కేటాయింపుల్లో మిగతా రాష్ట్రాలు విద్యారంగానికి సగటున 14.8 శాతం నిధులు కేటాయిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం అందులో సగం అంటే 7.6 శాతం మాత్రమే కేటాయించింది. బలమైన జాతిని నిర్మించటానికి నేటి విద్యార్థులే ముఖ్యమన్న విషయాన్ని ఈ ప్రభుత్వం మర్చిపోయింది. అధికారంలోకి వస్తే ఏడాదిలోనే 2 లక్షల ఉద్యోగాలిస్తామన్న రేవంత్ రెడ్డి%ా% ఇప్పటివరకు గత ప్రభుత్వంలో వచ్చిన నోటిఫికేషన్లకు నియామక పత్రాలు ఇవ్వటానికే పరిమితమయ్యారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 2 లక్షల నియామకాలు పూర్తి చేస్తామన్న ఆయన ఇప్పుడు మాత్రం 30 వేల ఉద్యోగాలకు మాత్రమే నోటిఫికేషన్లు విడుదల చేశారు. రాహుల్‌గాంధీ, ప్రియాంకాగాంధీ లాంటి వారిని ఆర్టీసీ క్రాస్ రోడ్స్ గల్లీల్లో తిప్పి మరీ ప్రచారం చేసిన కాంగ్రెస్ నాయకులు ప్రస్తుతం నియామకాల మీద నోరు మెదపట్లేదు. రాష్ట్రంలోని నిరుద్యోగులకు భృతి ఇస్తామన్న కాంగ్రెస్ మ్యానిఫెస్టోలోని హామీలు కాగితాల మీదే మిగిలిపోయాయి.తెలంగాణ డిగ్రీ కాలేజీలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద ఇవ్వాల్సిన రూ.5,900 కోట్ల బకాయిలు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయి. రేవంత్ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల నాణ్యమైన విద్యను విద్యార్థులు అందుకోలేకపోతున్నారు. ఈ సంవత్సర కాలంలో చాలా కాలేజీలు మూతపడటం రాష్ట్రంలోని విద్యారంగం దుస్థితికి నిదర్శనం. గత పదేండ్లలో తెలంగాణలో విద్యాసంస్థల సంఖ్య భారీగా పెరగగా.. ఈ ఒక్క ఏడాదిలోనే అనేక ఫార్మా, డిగ్రీ, ఇంజినీరింగ్ కాలేజీలు మూతపడ్డాయి. వాటికి రావాల్సిన బకాయిలను విడుదల చేయటంలో రేవంత్ ప్రభుత్వం చేస్తున్న తాత్సారమే దీనికి కారణం.జాతీయ విశ్వవిద్యాలయ ర్యాంకింగ్‌లో తెలంగాణ నుంచి ఏ ఒక్క ప్రభుత్వ విశ్వవిద్యాలయం కూడా టాప్- 100లో స్థానం పొందలేకపోయింది. విద్యాసంస్థల్లో పనిచేస్తున్న బోధన, బోధనేతర సిబ్బందికి జీతాలు చెల్లించే పరిస్థితి లేదు. ఇక సర్వశిక్షా అభియాన్ కింద పనిచేస్తున్న సిబ్బంది కూడా సమ్మె బాటపట్టారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు మెస్ ఫీజులను విడుదల చేయటానికి కూడా రేవంత్ ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తున్నది. సుమారు 13 లక్షల మంది విద్యార్థులు తమకు రావాల్సిన స్కాలర్‌షిప్ కోసం ఎదురుచూస్తున్నారు. అధికారపేక్షతో అలవికాని హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అత్యంత కీలకమైన విద్యా శాఖను భ్రష్టుపట్టిస్తున్నది. ఇప్పటి వరకు విద్యా శాఖ మంత్రిని నియమించకుండా ముఖ్యమంత్రి తన దగ్గరే ఆ శాఖను ఉంచుకోవటం సరికాదు. ఇప్పటికైనా సమర్థులకు ఆ శాఖను కేటాయించి విద్యా రంగం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలి.ఓల్డ్ పెన్షన్ స్కీమ్‌ను తిరిగి అమల్లోకి తీసుకువస్తామన్న కాంగ్రెస్ పార్టీ ఇప్పటివరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. పెండింగ్ డీఏలను విడుదల చేయాల్సి ఉన్నా పట్టించుకోవట్లేదు. ఉద్యోగులు 51 శాతం ఫిట్‌మెంట్ బెనిఫిట్ కోసం ఎదురుచూస్తున్నారు. హెల్త్‌కార్డులు, బీమా సౌకర్యాలు సరిగా అందట్లేదు. ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు సిబ్బందిని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తున్నా ఈ ప్రభుత్వం ఏ మాత్రం కనికరం చూపించట్లేదు. గత ప్రభుత్వంపై నిరాధర ఆరోపణలు చేసి పదవులు పొందిన నాయకులు ఇప్పుడు విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యలపై నోరు మెదపట్లేదు. ఇప్పటికైనా తెలంగాణ బుద్ధిజీవులు, విద్యావేత్తలు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అన్యాయాలను ప్రశ్నించాల్సిన అవసరం ఉన్నది.

మొదటిపేజీ తరువాయి

## ల్యాండింగ్ గేర్ వైఫల్యంతోనే ప్రమాదం.. 179 మంది మృతి

దక్షిణ కొరియాలోని ముయాన్ ఎయిర్‌పోర్టులో ఘోర విమాన ప్రమాదం జరిగింది. థ్యాయ్‌లాండ్ రాజధాని బ్యాంకాక్ నుంచి ముయాన్‌కు వచ్చిన బెజూ ఎయిర్ ఫ్లైట్‌కు చెందని 7%జ%2216 బోయింగ్ విమానం ల్యాండ్ అవుతుండగా అదుపుతప్పింది. రన్‌వేపై రక్షణ గోడను ఢీకొని పేలిపోయింది. భారీగా మంటలు చెలరేగాయి. దీంతో విమానంలోని 179 మంది సజీవదహనమయ్యారు. మరో ఇద్దరు మాత్రమే ప్రాణాలతో బయపడ్డారు. ఘటనా సమయంలో విమానంలో 175 మంది ప్రయాణికులు, ఆరుగురు సిబ్బంది సహా మొత్తం 181 మంది ఉన్నట్లు జెజూ విమానయాన సంస్థ ప్రకటించింది. కాగా, విమానం ల్యాండ్ కావడానికి ప్రయత్నించిన సమయంలో ల్యాండింగ్ గేర్ సమస్యతోనే ప్రమాదం జరిగినట్లు అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 9 గంటలకు ఈ ఘోర విమాన ప్రమాదం జరిగింది. విమానం రన్‌వేపై ల్యాండ్ అవుతున్న సమయంలో ముందు చక్రం తెరుచుకోకపోవడంతో విమానం రన్‌వేకు తగిలింది. ఈ క్రమంలో విమానం అదుపు తప్పి రన్‌వే పక్కన ఏర్పాటు చేసిన కాంక్రీటు గోడను ఢీకొట్టడంతో విమానంలో ఇంధనం ఒక్కసారిగా మండిపోయి మంటలు వ్యాపించాయని తెలిపారు. దట్టమైన నల్లని పొగలు ఆ ప్రాంతమంతా వ్యాపించాయి. 32 అగ్ని మాపక ట్రక్కులు, హెలికాప్టర్లు హుటాహుటిన అక్కడి చేరుకుని మంటలను అదుపు చేశాయి. అయితే అప్పటికే అంతా మృత్యువాతపడ్డారు. ఇద్దరు విమాన సిబ్బంది మినహా మిగతా అందరూ చనిపోయినట్లు నట్లు అధికారులు వెల్లడించారు. వారిలో 173 మంది దక్షిణ కొరియాకు చెందినవారు కాగా, ఇద్దరు థాయ్ జాతీయులని తెలిపారు.ఈ ప్రమాదంపై తాత్కాలిక అధ్యక్షుడు చోయ్ సాంగ్ మోక్ స్పందించారు. తక్షణమే అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కాగా, ప్రమాదం నేపథ్యంలో ముయాన్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో అన్ని విమానాల రాకపోకలను రద్దు చేశారు.

మొదటిపేజీ తరువాయి

## సంక్రాంతి తర్వాత మహోద్యమమే..

ఫీజు రీయింబర్స్‌మెంట్ అందక లక్షలాది మంది విద్యార్థులు అల్లాడిపోతున్నారని బండి సంజయ్ అన్నారు. కాలేజీ యాజమాన్యాలు నష్టపోయి కాలేజీలు ముసుకునే దుస్థితి వచ్చిందని.. దీంతో ఫీజులు కట్టాలని విద్యార్థులపై ఒత్తిడి తీసుకొస్తున్నారని తెలిపారు. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం, కాలేజీ యాజమాన్యాల మధ్య విద్యార్థులు నలిగిపోతున్నారని చెప్పారు. సంక్రాంతిలోపు బకాయిపడ్డ ఫీజు రీయింబర్స్‌మెంట్ డబ్బులను చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి నాయకత్వంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేసి ప్రభుత్వం మెడలు వంచి తీరుతామని అల్టిమేటం జారీ చేశారు.అధికారంలోకి రాగానే 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని హామీ ఇచ్చి మాట తప్పిందని కాంగ్రెస్ ప్రభుత్వంపై బండి సంజయ్ మండిపడ్డారు. ఇప్పటివరకు 25 వేల ఉద్యోగాలకు మాత్రమే నోటిఫికేషన్ ఇచ్చి.. 50 వేల ఉద్యోగాలు భర్తీ చేసినట్లు గప్పాలు కొడుతోందని విమర్శించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల నిరుద్యోగులు ఉద్యోగాల్లేక ఆత్మహత్యలు చేసుకునే దుస్థితి నెలకొనడం బాధాకరమని అన్నారు.యూత్ డిక్లరేషన్ పేరిట నిరుద్యోగులకు ఇచ్చిన హామీలన్నీ కాంగ్రెస్ తుంగలో తొక్కిందని మండిపడ్డారు. నిరుద్యోగులకు రూ.4 వేల భృతి ఇస్తామని మాట తప్పిందన్నారు. ఒక్కో నిరుద్యోగికి కాంగ్రెస్ ప్రభుత్వం రూ.48 వేలు బకాయి పడిందని.. బకాయి పడ్డ ఆ డబ్బును వెంటనే నిరుద్యోగులకు ఇవ్వాలని సూచించారు. అలాగే 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.మన్మోహన్ అంత్యక్రియలపై కాంగ్రెస్ రాజకీయాలు చేయడం సిగ్గుచేటుమాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అంత్యక్రియలపై కాంగ్రెస్ రాజకీయం చేయడం సిగ్గుచేటు అని బండి సంజయ్ విమర్శించారు. మన్మోహన్ సింగ్ ప్రధాన మంత్రిగా ఉన్న పదేళ్లు సూపర్ ప్రధానిగా సోనియాగాంధీ కొనసాగుతూ రబ్బర్ స్టాంప్‌గా మార్చేసిందని ఆరోపించారు. అలాగే మన్మోహన్ సింగ్ ప్రభుత్వం ప్రజాప్రతినిధ్యం చట్టంలోని నిబంధనలను సవరిస్తూ ఆర్డినెన్స్ తీసుకొస్తే.. ఆ ఆర్డినెన్స్ కాపీలను రాహుల్ గాంధీ చింపివేసి మన్మోహన్‌ను దారుణంగా అవమానించారని అన్నారు. కానీ మన్మోహన్ సింగ్ సేవలను గుర్తించి అధికారికంగా అంత్యక్రియలు నిర్వహించి ఆయనకు ఢిల్లీలోనే స్మారక స్థల్ నిర్మించేందుకు సిద్ధమైందని తెలిపారు. మాజీ ప్రధానిగా పనిచేసిన పీవీ నర్సింహారావు అంత్యక్రియలను ఢిల్లీలో నిర్వహించకుండా అవమానించిన కాంగ్రెస్ పార్టీకి.. మోదీ ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక అర్హత లేదని అన్నారు.

## లంబాడి హక్కుల పోరాట సమితిలో విభేదాలు సృష్టించాలనుకుంటే తాటతీస్తా... రాంబల్ నాయక్



**షాద్ నగర్ లో లంబాడీల సింహ గర్జన సభ విజయవంతం**

**లంబాడీల అధికార భాషగా గోర్ బోలిని ప్రకటించాలి**

**గోర్ బోలి భాషను రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేసిన నాయకులు**

**సేవాలాల్ జయంతి నాడే గోర్ బోలిని అధికారిక భాషగా ప్రకటించాలి**

**ప్రభుత్వాలు లంబాడీల హక్కుల సాధనకై కృషి చేయాలి**

**ఇప్పటికీ మా లంబాడీలను ఓటు బ్యాంకు రాజకీయంగానే వాడుకుంటున్నారు**

**నేటికీ అభివృద్ధికి నోచుకోని తండాలు ఎన్నో ఉన్నాయి**

**నేటికీ తండాల్లో మౌలిక వసతులకు కల్పనకు ఏ ప్రభుత్వం కృషి చేయడం లేదు**

**నేటికీ రోడ్లు,స్కూల్లు,ప్రాథమిక ఆసుపత్రులు లేని తండాలెన్నో**

**ఓట్లు మావి సీట్లు మీవా.. మాకు రాజ్యాధికారం కావాలి**

**లగచర్లలో రేవంత్ రెడ్డికి లంబాడీల భూములే దొరికాయా- రాంబల్ నాయక్**

**లగచర్లలో మా లంబాడీల బిడ్డలను అక్రమ అరెస్టులు చేసి జైల్లో వేశారు**

**ఎస్టీ వర్గీకరణను మేము చేయమని అడిగామా**

**కేంద్ర ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరించి ఎస్సీలతో పాటు ఎస్టీ వర్గీకరణ చేస్తోంది**

**తెలంగాణ లంబాడి హక్కుల పోరాట సమితి అధ్యక్షునిగా రాంబల్ నాయక్ నియామకం**

**ఒకే వేదికపై అన్ని పార్టీల నాయకులు కలిసి రావడం శుభ పరిణామమన్న నాయకులు**

**తెలంగాణ వీణ, షాద్ నగర్, డిసెంబర్ 30:**

లంబాడీల సింహ గర్జన సభను షాద్ నగర్ పట్టణంలోని సాయి రాజా ఫంక్షన్ హాల్ లో లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లంబాడీల అధికార భాష గోర్ బోలిని కేంద్ర ప్రభుత్వం అధికారిక భాషగా ప్రకటించాలని, లంబాడీల గురువు సంత్ సేవాలాల్ మహారాజ్ జన్మదినం పురస్కరించుకొని దాదాపు వేల సంవత్సరాల చరిత్ర గల లంబాడీ భాషకు గుర్తింపుగా రాజ్యాంగం లోని 8వ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేశారు. అయితే అంతకుముందు లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో షాద్ నగర్ పట్టణంలోని రైల్వే స్టేషన్ నుండి సాయి రాజా ఫంక్షన్ హాల్ వరకు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నలుమూలల నుంచి లంబాడా నాయకులు పాల్గొన్నారు. భారీ ఎత్తున కొనసాగిన ఈ ర్యాలీలో నియోజకవర్గంలోని ఆరు మండలాల నుంచి భారీ ఎత్తున యువత, గిరిజన నాయకులు అభిమానులు పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు. తెలంగాణ లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు లంబాడ నాయకులు మాట్లాడుతూ ఇప్పటివరకు అన్ని ప్రభుత్వాలు లంబాడీలను ఓటు బ్యాంకు రాజకీయంగానే వాడుకుంటున్నారని కానీ మాకు ఇప్పటివరకు ఏ న్యాయం జరగ లేదని తండాలను రెవెన్యూ గ్రామాలుగా గుర్తించి అభివృద్ధి చేయాలని కోరారు. నియంత రెడ్డికి ఒక న్యాయం లంబాడా బిడ్డలకు ఒకన్యాయమా అని పాట రూపంలో ప్రభుత్వాలు లంబాడీలపై ద్వంద నీతిని అవలంబిస్తున్నాయని పాడటం విశేషం ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి గౌరవ అధ్యక్షులు మిట్టు నాయక్ మాట్లాడుతూ నేటికీ స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడుస్తున్న గిరిజన తండాలకు రోడ్లు సరిగా లేకపోవడం సిగ్గుచేటని ఇప్పటికీ మా పిల్లలు స్కూళ్లకు కాలేజీలకు కాలినడకనే నడిచి వెళ్తున్నారని కనీసం మా తాండల్లో స్కూళ్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు లేకపోవడం బాధాకరమని అన్నారు. నేటికీ కనీస మౌలిక వసతులు కల్పించడంలో నేటి ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయని గుర్తు చేశారు. ఇప్పటికైనా ప్రతి లంబాడ బిడ్డ రాజకీయంగా ఎదిగితేనే సామాజికంగా, ఆర్థికంగా ఎదగడానికి అవకాశం ఉంటుందని అన్నారు. ఇప్పటికైనా లంబాడ బిడ్డలు అందరు ఒక తాటిపైకి వచ్చి మన హక్కుల సాధనకై పోరాటం చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి తెలంగాణ అధ్యక్షులుగా రాంబల్ నాయక్ మాట్లాడుతూ లంబాడ పోరాట హక్కుల సమితి ఈ లంబాడీల గర్జన కార్యక్రమాన్ని నిర్వహించడానికి ఓవైపు ప్రయత్నిస్తుంటే, కొంతమంది అందులో విభేదాలు సృష్టించాలని ప్రయత్నిస్తున్నారని అలా చేస్తే కొడుకా మీ తాట తీస్తా అంటూ, వేల సంవత్సరాల చరిత్ర ఉన్న లంబాడీలను ఇప్పటికి నేటి ప్రభుత్వాలు గుర్తించకపోవడం బాధాకరమని అన్నారు. లంబాడీల అధికార భాష గోర్ బోలి లిపిని అధికారిక భాషగా గుర్తించి రాజ్యాంగం లోని 8వ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేశారు. ప్రతి రాజకీయ పార్టీలో మా లంబాడ సోదరులు ఉన్నారు. ఎన్ని పార్టీలు ఉన్నాయో అన్ని పార్టీల జెండాలు మోస్తున్నాం కానీ మా గోర్ బోలి లిపిని ఎందుకు గుర్తించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. లంబాడీల ఐక్యతను దెబ్బతీసేలా నాయకుడు ప్రవర్తించిన వారి పతనం చూస్తామని హెచ్చరించారు. మీ స్వలాభం కొరకు ఫ్యాక్టరీలు పెట్టుకోవడానికి మా లంబాడి బిడ్డల భూములే దొరికాయని అని మాట్లాడుతూ రేవంత్ రెడ్డి సర్కార్ లగచర్ల లో శాంతియుతంగా జరుగుతున్న ర్యాలీలో నానా రభస చేసి అక్కడి గిరిజనులను అక్రమ అరెస్టులు చేసి జైలు పాలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. లంబాడీల ఆది దైవం గురువు సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి రోజునే గోర్ బోలి భాషను అధికారిక భాషగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొంతమంది నాయకులు మాట్లాడుతూ పూర్వకాలం 2000 సంవత్సరాల క్రితం ఒకరికి పెట్టే స్థాయిలో ఉండేవారమని కానీ నేటి కాలంలో అడుక్కునే స్థాయికి దిగజాల వలసి వచ్చిందని అన్నారు. మా లంబాడి హక్కుల పోరాట సమితి సమిష్టి కృషి ద్వారానే 6% ఉన్న రిజర్వేషన్లు 10 % శాతానికి పెంచుకోగలిగామని అదేవిధంగా 3600 పైచిలుకు గ్రామపంచాయతీలలో విజయం సాధించగలిగామని అందుకే లంబాడీలకు కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు ఒకే భాష ఒకే రిజర్వేషన్ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. మాదిగల రిజర్వేషన్ కావాలని మాదిగల రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ సుప్రీంకోర్టుకు వెళితే మాదిగలకు వర్గీకరణ చేయకుండా ఎస్సీ, ఎస్టీలను కలిపి వర్గీకరణ చేయడం ఎంతవరకు న్యాయమని అన్నారు. మా ఎస్టీలు వర్గీకరణ చేయమని మిమ్మల్ని ఎప్పుడైనా అడిగామా అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాంబల్ నాయక్, మిట్టు నాయక్, మంగులాల్ నాయక్, చంద్ర నాయక్, దాస్ రామ్ నాయక్, హుమ్లా నాయక్, లక్ష్మణ్ నాయక్ బిఆర్ఎస్, తులసి రామ్ నాయక్, రాజు నాయక్, రాములు నాయక్, లక్ష్మణ్ నాయక్, లంబాడి హక్కుల పోరాట సమితి షాద్ నగర్ యువత ప్రెసిడెంట్ అయోధ్య శ్రీనివాస్, షాద్ నగర్ ప్రధాన కార్యదర్శి మోహన్ నాయక్ లతోపాటు అన్ని జిల్లాల నుండి లంబాడి హక్కుల పోరాట సమితి నాయకులు నియోజకవర్గంలో నుండి లంబాడ సోదరులు, నాయకులు, పెద్ద ఎత్తున యువత పాల్గొన్నారు.

## టైక్వాండో బెల్టులు బహుకరించిన సిఐ జి చరమందరాజు

**హుజూర్ నగర్ రూరల్, డిసెంబర్ 29, తెలంగాణ వీణ :**

హుజూర్నగర్ పట్టణంలో తెలంగాణ స్టేట్ టైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో కోచ్ %జు%. అంబేద్కర్ బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హుజూర్ నగర్ సిఐ చరమంద రాజు పాల్గొని టైక్వాండో బెల్టులను ప్రధానం చేసి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ టైక్వాండో విద్యార్థినీ విద్యార్థులు అందరూ నేర్చుకొని శారీరక ఆరోగ్యం, స్వీయ రక్షణ, క్రమశిక్షణ నేర్చుకోవాలన్నారు. సర్టిఫికెట్లకు విద్యా ఉద్యోగాల్లో స్పోర్ట్స్ కోటా రిజర్వేషన్ ఉంటుందన్నారు. ఈ రోజుల్లో ప్రతి ఒక్కరు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే వ్యాయామం తప్పనిసరిగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టైక్వాండో ఎగ్జామినర్ అనిల్ కుమార్ మరియు సూర్యపేట జిల్లా టైక్వాండో అసోసియేషన్ ఇన్చార్జి సెక్రెటరీ ,కోచ్ అంబేద్కర్ పాల్గొన్నారు

తెలంగాణ వీణ
తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
8328209811

# హమాలి కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటుకై చలో కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయండి

### మూలుగు మండల జిల్లా నాయకులు - కె.వెంకట చారి , ఎర్రోళ్ల మల్లేష్ పిలుపు

**తెలంగాణ వీణ ములుగు**



హమాలి కార్మికుల కొరకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 2024 డిసెంబర్ 30 న సిద్దిపేట జిల్లా కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాకు హమాలి కార్మికులందరూ పాల్గొని ధర్నాను జయప్రదం చేయాలని ములుగుమండల సిఐటియు నాయకులు ఎర్రోళ్ల మల్లేశం పిలుపునిచ్చారు ఒంటిమామిడి మార్కెట్ హమాలి కార్మికులతో కలిసి హమాలి వెల్ఫేర్ బోర్డు సాధనకై సిద్దిపేట జిల్లా కలెక్టరేట్ ధర్నా ను జయప్రదం చేయడం కోసం కరపత్రం విడుదల చేసినారు ఈ సందర్భంగా అతను మాట్లాడుతూ హమాలీ కార్మికులకు పని ప్రదేశాల్లో అనేక సందర్భాలలో ప్రమాదాలు జరిగి కాళ్లు, చేతులు విరిగి పోవడం ప్రాణాలు కూడా కోల్పోతున్న సందర్భాలు ఉంటున్నాయని ఇలాంటి కార్మికులను ఆదుకోవడానికి ప్రభుత్వం ఎలాంటి సంక్షేమ పథకాలు అమలు చేయడం లేదని అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం హమాలి కార్మికులకు గుర్తింపు కార్డులు, ప్రమాద బీమా, ఈఎస్ఐ, పిఎఫ్ గ్రాడ్యుటి పెన్షన్ లాంటి సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వ గోదాముల లోని హమాలి కార్మికులను నాలుగవ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని పని ప్రదేశాలలో కనీస మౌలిక వసతులు కల్పించాలని కార్మికులందరికీ ఇండ్లు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని డిమాండ్ చేసినారు

# గుర్రం గూడా లో పుట్టం లలిత సంస్మరణ కార్యక్రమం

**తెలంగాణ వీణ, హైదరాబాద్....**

పుట్టం లలిత సంస్మరణ కార్యక్రమం గుర్రం గూడా లో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఆమె చిత్రపటం కి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. స్థానిక ప్రజల తో పాటు ఆమె కుమారులు, కోడళ్ళు,కూతుర్లు, అల్లుళ్ళు, మనవళ్లు మనవరాలు మొదలైన కుటుంబ సభ్యులు ప్రగడ సంతాపం తెలిపారు.



## తెలంగాణ రాష్ట్ర పద్మశాలి అధ్యక్షుడు వల్లకాటీ రాజకుమార్ ని కలిసిన కుత్బుల్లాపూర్ పద్మశాలి సంఘం నాయకులు

**కుత్బుల్లాపూర్ (తెలంగాణ వీణ) :**

తెలంగాణ రాష్ట్ర పద్మశాలి అధ్యక్షుడు వల్లకాటీ రాజకుమార్ ని తెలంగాణ రాష్ట్ర ఆర్ఎంపీ ,పీ ఎంపీ, వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు పెండెం. నాగభూషణం ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రం లో పద్మశాలి లసమస్యలపై పరిష్కారం కొరకు కృషి చేయాలన్నారు.పద్మశాలి తెలంగాణ రాష్ట్ర ఆర్ఎంపీ ,పీ ఎంపీ, వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు పెండెం. నాగభూషణం, సాయిని అమృతం,దొంత యాత్రి మహర్షి, కొండ నాగయ్య , వెంకటేశ్వర ఋషి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.





# మున్నూరు కాపులు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలి....

# దడువై రాఘవేందర్









**తెలంగాణ వీణ, హైదరాబాద్:**

మున్నూరు కాపులు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించేందుకు కృషి చేస్తున్నామని మున్నూరు కాపు విద్యార్థి వసతి గృహం ట్రస్ట్ బోర్డు ఫౌండర్ ట్రస్టీ కుమారుడు దడువై రాఘవేందర్ రావు పేర్కొన్నారు. ఆదివారం లాలాపేట్ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర కేలండర్ ను లాలాపేట్ నఫీజ్ గార్డెన్ హాల్లో కంటెస్టెడ్ కార్పొరేటర్ ఆదం సంతోష్ కుమార్, జాతీయ మెజీషియన్ సామల వేణు, మాజీ కార్పొరేటర్ ఆదం విజయ్ కుమార్, అధ్యక్షులు చిలుక శ్రీనివాస్ కులస్థులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దడువై రాఘవేందర్ రావు మాట్లాడుతూ కులస్తులు అభివృద్ధి చెందాలనే లక్ష్యంతోనే మున్నూరు కాపు విద్యార్థి వసతిగృహం ట్రస్ట్ బోర్డ్ చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రతి సంవత్సరం ప్రతిభ కల్గిన ఎంతో మంది పేద విద్యార్థుల చదువుకోసం లక్షలాది రూపాయలను ఖర్చు చేస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని అందరు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఆదం సంతోష్ కుమార్ మాట్లాడుతూ మున్నూరు కాపులు సామాజిక సేవలో ముందుంటారన్నారు. కులస్థులు ఒకరికొకరు సహకరించుకొని అభివృద్ధి చెందాలన్నారు. యాదగిరి గుట్టలో మున్నూరు కాపు వసతి భవనాన్ని నిర్మించడం జరిగిందన్నారు. మరో రెండంతస్థుల అదనపు నిర్మాణాన్ని చేపట్టబోతున్నామన్నారు. కులస్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం లాలాపేట్ మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు చిలుక శ్రీనివాసులు మాట్లాడుతూ గత 10 సంవత్సరాలుగా లాలాపేట్ మున్నూరు కాపుల సంక్షేమం కోసం వివిద కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. లాలాపేట్లో మున్నూరు కాపు భవనాన్ని నిర్మించుకున్నామన్నారు. కులస్థులందరు ఐక్యంగా ఉండి, సభ్యత్వ నమోదు చేసుకుంటేనే అన్ని విధాలుగా సంఘం నుంచి సహాయ సహాకారాలు అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో లాలాపేట్ మున్నూరు కాపు సంఘం ప్రధాన కార్యదర్శి మీసాల శ్రీనివాస్, కోషాధికారి కొండమడుగు నాగరాజు, ఉపాధ్యక్షులు చింతల కృష్ణస్వామి, చిలుకూరి వెంకటర్ రావు, సేవెళ్లి వెంకటయ్య, గర్షమోహన్, మాడ ప్రమోద్ కుమార్, సలహాదారులు గుండం పాండు రంగం, కార్యదర్శులు చెలిమెల రాజు, పాట్ల చెరువు ముత్యాలు, పార్వతి పరమేశ్, సప్పిడి వెంకటేష్, ఆకుల లక్ష్మినారాయణ, లీగల్ సలహాదారుడు వంగ వెంకట్ రాజు, ఎగ్జిక్యూటీవ్ మెంబర్స్ మీసాల ప్రకాష్ రావు, చిలుక సంతోష్ కుమార్, తోట కార్తిక్ చక్రవర్తి, మీసాల శ్రీనివాస్, గడ్డం చంద్రకుమార్, మంత, సంతోష్, వంగల సురేష్, మత్యాల రాజ్ కుమార్, పార్వతి రాము, లక్కాకుల రమేష్, కాశ సంతోష్ పాటు పలువురు సంఘం ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## ఖోఖో సీఎం కప్ కు ఎంపికైన ఉప్పల్ సాగర్ గ్రామర్ స్కూల్ విద్యార్థినిలు

### అభినందించిన స్కూల్ కరస్పాండెంట్ ధన్ సాగర్

**తెలంగాణ వీణ,ఉప్పల్ ..**

వరంగల్ ల్లో జరగనున్న సీఎం కప్ (ఖోఖో)కు ఉప్పల్ సాగర్ గ్రామర్ స్కూల్ చెందిన ముగ్గురు విద్యార్థినిలు సెలెక్ట్ అయ్యారు. ఈ సందర్భంగా సెలెక్ట్ అయిన ఎం. శ్రీదివ్య, టి జ్వాలా శ్రీ,ఎస్.స్నేహ లత రెడ్డి లను సాగర్ గ్రామర్ స్కూల్ కరస్పాండెంట్ ధన్ సాగర్ వారి కి పుష్పగుచ్ఛాన్ని అందించి అభినందించారు. ఈ సందర్భంగా ధన్ సాగర్ మాట్లాడుతూ తమ విద్యార్థులు సీఎం కప్ కు ఎంపికవ్వడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. స్కూల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు క్రీడల్లో రాణించేందుకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామన్నారు. విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించేందుకు తమ శక్తి వంచన లేకుండా ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళుతున్నామని కరస్పాండెంట్ చెప్పారు.



# తెలంగాణ వంజరి సంఘం నూతన సంవత్సర కేలండర్ ఆవిష్కరణ

**తెలంగాణ వీణ హైదరాబాద్ ...**

తెలంగాణా వంజరి సంఘం ఆధ్వర్యములో రూపొందించిన 2025 సంవత్సరానికి సంబందించిన క్యాలెండర్ ను ఆదివారం తార్నాక లోని రాష్ట్ర వంజరి సంఘం భవనం లో ఆవిష్కరంచారు. ఈ కార్యక్రమములో అధ్యక్షులు కాలేరు నరేందర్, ప్రధానకార్యదర్శి కాందారి వెంకటేశం, కోశాధికారి కాలేరు అమరేందర్, ట్రష్టు బోర్డు ఛైర్మెన్ సారంగు నర్సింగ్ రావు, ముఖ్యసలహాదారులు సాల్వేరు ముతయ్య, సలహాదారులు కాలేరు సురేందర్, బానుక ఆంజనేయులు, ఉపాధ్యక్షులు ఆముద విజయ్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ కరిపే ప్రవీణ్ కుమార్, మాజీ అధ్యక్షులు కాలేరు విశ్వనాథం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.





# అన్ని వర్గాల పట్టభద్రులకు అందుబాటులో ఉంటా

- నిరుద్యోగులకు ఉద్యోగ రూపాకల్పనలో ముందుటా..
- మంచిర్యాల పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

**కరీంనగర్ తెలంగాణ వీణ**

రాబోయే రోజుల్లో అన్ని వర్గాల పట్టభద్రులకు అందుబాటులో ఉండి నిరుద్యోగ యువతకు ఉద్యోగ రూపకల్పనలో తన వంతుగా కృషి చేస్తానని పట్టభద్రులు ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు.. ఆదివారం మంచిర్యాల పట్టణంలో జిల్లాస్థాయి పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనం అంగరంగ వైభవంగా జరిగింది.. ఈ కార్యక్రమానికి ప్రైవేటు ఉపాధ్యాయులు ప్రభుత్వ ఉద్యోగులు బ్యాంకు ఉద్యోగులు ఇన్సూరెన్స్ ఉద్యోగులు మెడికల్ రిప్రజెంటివ్స్,మైన్స్ లో పని చేసే పట్టభద్రులు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీటెక్ , ఎంటెక్ చదువుకున్న 70 శాతం మంది యువత సింగరేణి మైన్స్ లో పనిచేస్తున్నట్టు తన దృష్టికి వచ్చిందని అన్నారు.. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన జాబ్ క్యాలెండర్ అమలును తూచా తప్పకుండా అమలు చేస్తానని వెల్లడించారు.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే 50 వేల ఉద్యోగాలు ఇచ్చిందని..ఈ ప్రక్రియ ఆరంభ శూరత్వం కాకుండా మిగతా నాలుగు సంవత్సరాలు కూడా అదే విధంగా ఉద్యోగ రూపకల్పనలో ముందుండాలని ఆకాంక్షించారు.. నిరుద్యోగ యువతకు అండగా ఉండేందుకే ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నట్టు వెల్లడించారు.. ప్రైవేటు జూనియర్ డిగ్రీ పీజీ కళాశాల యాజమాన్యాలకు ప్రభుత్వం నుండి రావలసిన ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను ఇప్పించేందుకు తన వంతుగా కృషి చేస్తానని.. యాజమాన్యాలు మూడోసారి సమ్మె చేయడానికి పావులు కదుపుతున్నారని అన్నారు .. గత 15 రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు ఉద్యోగ భద్రత తో కూడిన (మినిమం పే స్కేల్) అమలుతో పాటు వారి ఉద్యోగాలను రెగ్యులరైజేషన్ చేయాలని సమ్మె చేస్తున్నారని.. ఉట్నూర్ లో ఐటీడీఏ ఉద్యోగులు సమ్మె చేస్తున్నారని ప్రభుత్వం స్పందించి

%ూూా-ఘణూ% ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరారు... కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో సమ్మెలు మంచి పరిణామం కాదని ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకొని కస్తూర్బా టీచర్లు సమ్మె విరమించి విధుల్లో హాజరయ్యే విధంగా ఏదైనా హామీ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న లైబ్రరీలను బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. అన్ని గ్రంథాలయాలు మౌలిక సదుపాయాలతో పాటు ప్రభుత్వ పక్షాన మధ్యాహ్న భోజనం ఏర్పాటుకు కృషి చేస్తారని అన్నారు.. బీసీ ఎస్సీ ఎస్టీ స్టడీ సర్కిల్లో ఫుల్ టైం ఎంప్లాయిస్ మరియు ట్రైనర్స్ ను నియమించి నిరంతరం ట్రైనింగ్ ఇచ్చే విధంగా కృషి చేయాలని అన్నారు.. వివిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కరీంనగర్ టీఎన్జీవో ఫంక్షన్ హాల్ లో 450 మంది బిఈడి పూర్తి చేసుకున్న నిరుద్యోగ యువతి యువకులకు టెట్ కోచింగ్ ఇవ్వడం





జరిగిందని గుర్తు చేశారు.. రాబోయే పట్టణ భద్రుల ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు..

## జాన్ పహాడ్ చెరువును,చెక్ డ్యామ్ ని రిజర్వాయర్ చేయాలని వినతి మండల పార్టీ అధ్యక్షుడు ఎన్ వి సుబ్బారావు

**పాలక వీడు న్యూస్.తెలంగాణ వీణ**

కృష్ణా నది వద్ద నూతనంగా నిర్మిస్తున్న లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నుండి జాన్ పహాడ్ చెరువును ప్రత్యేకంగా రిజర్వాయర్ చేయుటకు నేరుగా జానపాడు చెరువుకు నీరు వచ్చే విధంగా ఏర్పాటు చేయాలని జాన్ పహాడ్ గ్రామానికి చెందిన రైతులు మండల పార్టీ అధ్యక్షుడు ఎన్ వి సుబ్బారావు ఆధ్వర్యంలో ఐడిసి డి. ఇ. నవీన్ కాంత్ కి ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు.ఇదే విధంగా జాన్ పహాడ్ చెక్ డాం కూడా లిఫ్ట్ వాటర్ అందే విధంగా తగు చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో తాగు నీటికి కూడా ఇబ్బంది లేకుండా కృష్ణానది నీరు ఉపయోగంలోకి రావాలంటే కచ్చితంగా జాన్ పహాడ్ చెరువులో రిజర్వాయర్ గా మార్చాలని కోరారు. దీని పై డిఈ రైతుల అభ్యర్థన మేరకు అనుకూలంగా స్పందించారు. సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేస్తానన్నారు. అలాగే జాన్ పహాడ్ చెక్ డాం కూడా లిఫ్ట్ వాటర్ అందే విధంగా తగు చర్యలు తీసుకోవాలని మండల పార్టీ అధ్యక్షుడు ఎన్.వి.సుబ్బారావు కోరారు.దీని మూలాన ఇలాంటి ఏర్పాటు చేయడం వల్ల జాన్ పహాడ్, కొత్త తండా, చెరువు తండా,కల్మెట్ తండ ,దర్గా పరిసర ప్రాంతాలకు సాగునీరే కాకుండా ప్రత్యేకంగా త్రాగునీరు కూడా శాశ్వత పరిష్కారం ఏర్పాటు చేసినట్లు అవుతుందని సుబ్బారావు , అవసరమైతే ఈ విషయాన్ని నీటిపారుల శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని వారు చెప్పారు. ఈ విషయమై డిఈ సంబంధిత ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్తానని రైతులకు సానుకూలంగా స్పందించారు.తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ వూట్ల వెంకటేశ్వర్లు,కూరపాటి కోటయ్య, కాటూరి పుల్లారావు, నాగెండ్ల ఆంజనేయులు, ఆవులమంద వెంకటేశ్వర్లు షేక్ సైదా మస్తాన్,తదితర రైతులు పాల్గొన్నారు.





## నూతనోత్సాహాన్ని నింపిన ఆల్ఫోర్స్ ఇ- టెక్నో స్కూల్ స్పెక్ట్రమ్ వార్షికోత్సవ వేడుకలు

**కరీంనగర్ తెలంగాణ వీణ**

విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాల పట్ల అవగాహన ఉండాలని మరియు వాటిలో పాల్గొనేందుకు ఉత్సాహం నింపాలని తద్వారా వారికి సమాజంలో తగిన గుర్తింపు లభించడమే కాకుండా అవకాశాలు సైతం మెరుగుపడతాయని మల్లేశం ,చైర్మన్, జిల్లా గ్రంధాలయ సంస్థ, కరీంనగర్, రుద్ర రాజు, చైర్మన్, పురపాలక సంఘం, కొత్తపల్లి మరియు అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి తో కలిసి స్థానిక కొత్తపల్లి లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో టెక్నో పాఠశాలలో ఆట్టహాసంగా నిర్వహించినటువంటి స్పెక్ట్రమ్ (పాఠశాల వార్షికోత్సవ వేడుకలు) కు ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడారు. ప్రారంభానికి ముందు వారు సరస్వతి మాత విగ్రహానికి పూజా నిర్వహించి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా వైభవాన్ని పెంపొందించడమే కాకుండా ఒత్తిడి నుండి ఉపశమనం పొందుతామని మరియు విజయవకాశాలను మెరుగుపరచుకోవచ్చని తెలుపుతూ నేటి సమాజంలో సమయం భావం వలన చాలావరకు సాంస్కృతిక కార్యక్రమాలకు సమయం కేటాయించలేకపోతున్నారని కానీ ప్రతి ఒక్కరూ సమయాన్ని కేటాయించి వాటిలోని మాధుర్యాన్ని స్వీకరించినట్లయితే కార్యకలాపాలు చాలా ఉషారుగా కొనసాగించవచ్చని అభిప్రాయపడ్డారు.

ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో వైభవాన్ని చాటి చెప్పేదందుకు ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి సారాధ్యంలో నిధులను కేటాయిస్తూ కళలను పెంపొందిస్తున్నారని చెప్పారు. లిఅల్ఫోర్స్ విద్యా సంస్థల్లో నరేందర్ రెడ్డి పర్యవేక్షణలో విద్యార్థులకు చక్కటి విద్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించడమే కాకుండా ప్రణాళికలను రూపొందిస్తూ వాటి ప్రాముఖ్యతను విద్యార్థులు తెలియజేయడం చాలా గొప్ప విషయమని మరియు ఇతర విద్యాసంస్థలకు దీటుగా అత్యుత్తమ విద్యను అందిస్తున్నందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు.

గౌరవ అతిథి రుద్రరాజు మాట్లాడుతూ విద్యార్థులు రోజువారి కార్యక్రమాలలో సాంస్కృతిక కార్యక్రమాలు రూపొందించాలని మరియు వాటిలో పాల్గొనే వారికి ప్రత్యేక గుర్తింపు ఇవ్వాలని కోరారు. లినరేందర్ రెడ్డి సాధ్యంలో విద్యార్థులకు అన్ని విధాలుగా చేయూతనిచ్చి మరియు వారి అన్ని రంగాలలో అగ్రగామిగా నిలవడం తెలంగాణ రాష్ట్ర విద్యారంగానికి ఒక గొప్ప వరమని చెప్పారు. లిఅల్ఫోర్స్ అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు పాఠ్యాంశ ప్రణాళికలో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రాధాన్యమిస్తూ పరిరక్షించడంలో ప్రధాన పాత్ర పోషిస్తున్నదని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదని చెప్పారు. లివిద్యాసంస్థల ద్వారా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను చేపట్టడమే కాకుండా సాంస్కృతిక సంస్థలకు అన్ని విధాలుగా చేయూతనిస్తున్నామని మరియు వాటి అభివృద్ధికి పలు ప్రణాళిక రూపొందించి చక్కగా అమలు చేస్తున్నామని పాఠశాల స్థాయిలో విద్యార్థులకు అవకాశాలు కల్పిస్తూ వివిధ స్థాయిలకు ఎంపిక చేస్తూ చేస్తూ విజేతలుగా నిలుపుతున్నామని చెప్పారు వేడుకలలో భాగంగా విద్యార్థుల ప్రదేశించినటువంటి నృత్యాలు,నాటికలు అనిపించినటువంటి గేయాలు చాలా ఆలోచింపచేసాయి. అదే విధంగా వివిధ పోటీలలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు అతిథులు బహుమతులు ప్రధానం చేసి అభినందించారు-. ఈ కార్యక్రమంలో శ్రేయోభిలాషులు, తల్లిదండ్రులు సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## హక్కుల నేత మాధవరావు మృతి తీరనిలోటు..

- మానవ హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడుఆత్రం బుజంగ రావు.

**జన్నారం29డిసెంబర్( తెలంగాణ వీణ)**

మానవ హక్కుల వేదిక రాష్ట్ర పూర్వ అధ్యక్షులు,న్యాయవాది గొర్రెపాటి మాధవరావు మృతి ప్రజా హక్కులకు తీరనిలోటని మానవ హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు ఆత్రం బుజంగ్ రావు పేర్కొన్నారు.శనివారం రాత్రి నిజామాబాద్ లోని ఆయన నివాసంలో హక్కుల నేతలతో కలిసి పార్థివ దేహానికి నివాళులర్పించారు.ఆదివారం కుటుంబ సభ్యులు వైద్య విద్యార్థుల కోసం మాధవరావు శరీరాన్ని దానం చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సంతాప సభలో ఆత్రం బుజంగ్ రావు మాట్లాడారు. నేత్రదానమై..ఇతరులకు చూపునై..శరీర దానంతో వైద్య విద్యార్థులకు ప్రయోగ పాఠమై భావితరాలకు ఆదర్శమైనిలిచిన మాధవరావుకు జోహార్లు అని అన్నారు.తనతో పాటు అనేక మంది అభాగ్యులకు న్యాయవాదిగా బాసటగా నిలిచి వారి పక్షాన పోరాటం చేశారని గుర్తుచేసుకున్నారు.ఈ కార్యక్రమంలో మానవ హక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరుపతయ్య, పలువురు రాష్ట్ర, జిల్లాహక్కుల నేతలు పాల్గొన్నారు.




## ఆత్మకూర్ ఎస్ ఐ ని కలసిన మండల కాంగ్రెస్ నాయకులు.

**ఆత్మకూర్, తెలంగాణ వీణ, డిసెంబర్ 29,**

ఆత్మకూర్ పోలీస్ స్టేషన్ లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్ ఐ తిరుపతి ని ఆత్మకూర్ మండల కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వంగా కలసి పూల గుచ్చాలు ఇచ్చి శాల్వతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు, ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కుండే కృష్ణం రాజు, నీరుకుల్ల మాజీ వార్డ్ మెంబెర్ అర్షం రాజకుమార్, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ మెంబెర్ కొలగాని నరేష్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



## అగ్ని ప్రమాద బాధితులకు అండగా నిలిచినకార్పొరేటర్ కోలగని శ్రీనివాస్

**కరీంనగర్ తెలంగాణ వీణ**

కరీంనగర్ నగరపాలక సంస్థ ఒకటో డివిజన్ తీగలగుటపల్లి పరిధిలోని అంబేద్కర్ నగర్ నివాసి జంగాపల్లి శంకర్ ఇల్లు ( రేకుల షెడ్డు) శనివారం అగ్ని ప్రమాదానికి గురైంది. ప్రమాదంలో ఇంట్లోని నిత్యవసర వస్తువులు విద్యుత్ పరికరాలు మొత్తం కాలిపోయాయి. స్థానిక ఒకటో డివిజన్ కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్ బాధితులకు అండగా నిలిచి, తన సొంత ఖర్చులతో ఆ నిరుపేద కుటుంబానికి అవసరమైన నిత్యవసర వస్తువులు , విద్యుత్ సామాగ్రి ని అందించారు.



## ఇసుక లారీల దుమ్ము తో ప్రజల ఇక్కట్లు....

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్**
**డిసెంబర్ 29 తెలంగాణ వీణ**

మహాదేవపూర్ మండలం లోని పలు గ్రామాల్లో ప్రభుత్వం నిర్వహిస్తున్న ఇసుక రీచ్ ల నుండి వందలాది ఇసుక లారీలు మహాదేవపూర్ మీదుగా పట్టణాలకు వెళుతున్న క్రమంలో మండల ప్రధాన రహదారిపై దుమ్ము ధూళి విపరీతంగా లేస్తుండడంతో పాదాచారులు, వాహనదారులు, వ్యాపార సముదాయకులు ఇక్కట్లు పడుతున్నారు. లేస్తున్న దుమ్ముతో ఆరోగ్యాలు చెడిపోవడంతో పాటు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా టీజీఎండిసి ప్రాజెక్టు అధికారి శ్రీరాములు స్పందించి వెంటనే దుమ్ము సమస్య తలెత్తకుండా ఉండేందుకు ప్రతిరోజు ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం మూడు పూటలు కరెంటు సబ్స్టేషన్ నుండి, పెట్రోల్ పంపు వరకు ట్యాంకర్ ద్వారా నీటిని కొట్టి దుమ్ము ధూళి తలెత్తకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.



# ఫిల్మ్ క్రిటిక్స్ సంస్థ ఎప్పుడూ మా అనుబంధ సంస్థే

## – టియుడబ్ల్యుజే అధ్యక్షులు విరాహత్ అలీ

**హైదరాబాద్:డిసెంబర్28 తెలంగాణ వీణ**

ఫిలిం క్రిటిక్స్ అసోసియేషన్ ఎప్పుడూ తమ అనుబంధ సంస్థేనని, దశాబ్దాలుగా ఆ సంస్థ బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లోనే కొనసాగుతోందని, ఇక ముందు కూడా కొనసాగుతుందని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ అధ్యక్షులు విరాహత్ ఆలీ స్పష్టం చేశారు. బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లోని ఫిలిం క్రిటిక్స్ అసోసియేషన్‌కు చెందిన కార్యాలయాన్ని తిరిగి తమకు స్వాధీనం చేయాలని ఫిలిం క్రిటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు సురేష్ కొండేటి సారధ్యంలో శనివారం మధ్యాహ్నం టియుడబ్ల్యుజే అధ్యక్షులు విరాహత్ ఆలీని వారి కార్యాలయంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన్ను శాలువా, పూలబొకేతో సత్కరించారు.

ఈ సందర్భంగా ఫిల్మ్ క్రిటిక్స్ అసోసియేషన్ సీనియర్ సభ్యులు లక్ష్మణరావు గారు మాట్లాడుతూ... ఎన్నో దశాబ్దాలుగా ఇదే బిల్డింగ్ కేంద్రంగా మా సంస్థ నడుస్తోంది. ఇటీవల కొంత రాకపోకలు నెమ్మదించడం కరెక్టే. అయితే ఇక నుంచి రెగ్యులర్‌గా మా కార్యకలాపాలు ఇక్కడి నుంచి కొనసాగుతాయి అన్నారు.

ఫిలిం క్రిటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు సురేష్ కొండేటి మాట్లాడుతూ...బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌కు క్రిటిక్స్ సంస్థకు ఉన్న అనుబంధం తల్లీ బిడ్డల బంధం. అది ఎప్పటికీ కొనసాగాలనే కోరుకుంటున్నాము. ఇక నుంచి రెగ్యులర్‌గా కార్యక్రమాలు ఇక్కడి నుంచే కొనసాగిస్తాం. మా కార్యాలయాన్ని తిరిగి మాకు అప్పగించాల్సిందిగా టిడబ్ల్యుజె అధ్యక్షుల ను కోరుతున్నాం అన్నారు. ఫిలిం క్రిటిక్స్ మాజీ అధ్యక్షులు, సీనియర్ జర్నలిస్ట్ ప్రభు మాట్లాడుతూ... ఫిలిం క్రిటిక్స్ సంస్థ ఎప్పుడో పురుడుపోసుకుంది. సుదీర్ఘకాలంగా ఇదే బిల్డింగ్‌లో కొనసాగుతూ వస్తోంది. ఎప్పుడూ ఎక్కడికీ మారలేదు.. మారబోదు కూడా. ఇక ముందు కూడా టియుడబ్ల్యుజే అనుబంధ సంస్థగానే కొనసాగుతుంది అన్నారు. ఫిల్మ్ క్రిటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ...

ఈ ప్రెస్‌క్లబ్ అనేది క్రిటిక్స్‌కు పుట్టిల్లు. దీనితో మా అసోసియేషన్‌కు ఉన్న బంధం పేగుబంధం లాంటిది. ఫిలిం క్రిటిక్స్‌కు కేరాఫ్ ఎప్పటికీ బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్ మాత్రమే అన్నారు. టియుడబ్ల్యుజే అధ్యక్షులు విరాహత్ ఆలీ మాట్లాడుతూ... ఫిలిం క్రిటిక్స్ అనేది ఎన్నో దశాబ్దాల నుంచి ఉన్న సంస్థ. బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో అప్పటి నుంచి ఆ సంస్థకు కార్యాలయం ఉంది. అయితే ఇటీవల వారు తమ కార్యాలయాన్ని ఉపయోగించుకోక పోవడంతో మరో సోదర సంస్థ దాన్ని వినియోగించుకుంటోంది. అది ఎప్పటికీ క్రిటిక్స్ కార్యాలయమే. మీరు ఎప్పుడు కావాలంటే అప్పుడు ఇక్కడ మీ కార్యకలాపాలు నిర్వహించుకోవచ్చు. ఇంతకు ముందులా రెగ్యులర్‌గా క్రిటిక్స్ ఇక్కడ తమ కార్యకలాపాలు నిర్వహించుకుంటే బాగుటుంది అని నా ఫీలింగ్. ఫిలిం క్రిటిక్స్ సంస్థ ఎప్పటికీ మా





అనుబంధ సంస్థే. ఇప్పటికీ టియుడబ్ల్యుజే క్యాలెండర్,డైరీలో ఆ విషయాన్ని పేర్కొంటూనే ఉంటాం. క్రిటిక్స్‌కు ఎప్పుడూ అండగానే ఉంటాం అన్నారు.

ఈ కార్యక్రమంలో క్రిటిక్స్ ట్రెజరర్ హేమసుందర్, మాజీ సెక్రటరీ జనార్ధన్, సీనియర్ ఫిలిం జర్నలిస్ట్‌లు గిరిధర్, మణిగోపాల్, మురళి, ఆర్.కె. చౌదరి, 'సింహాసనం' సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దగట్టు జాతరకు 100 కోట్లు కేటాయించాలి

## గొర్రెల పెంపకం దారుల సహకార సంఘాల నల్లగొండ జిల్లా కార్యదర్శి ఊరిబండి శ్రీనివాస్ యాదవ్

**మాడుగులపల్లి డిసెంబర్ 29 తెలంగాణ వీణ**

మాడుగులపల్లి మండల కేంద్రంలో ఆదివారం యాదవ సంఘం విలేకరుల సమావేశం నిర్వహించారు. అనంతరం గొర్రెల పెంపకందారుల సంఘాల నల్గొండ జిల్లా కార్యదర్శి ఊరుబండి శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రెండవ అతిపెద్ద జాతర సూర్యాపేట జిల్లా దురాజ్ పల్లి పెద్దగట్టు జాతర ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి పెద్ద ఎత్తున జాతర జరుగుతుంది ఈ జాతరకు భారతదేశం నలుమూలల నుంచి పెద్ద ఎత్తున లక్షల సంఖ్యలో భక్తులు హాజరవుతారు జాతర దగ్గర పడుతుంది కాబట్టి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి స్థానిక మంత్రి ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి రోడ్లు భవనాల శాఖ మంత్రి,కోమటిరెడ్డి వెంకటరెడ్డి చొరవ తీసుకొని పెద్దగట్టు జాతరకు 100 కోట్లు కేటాయించాలని తక్షణమే పాలకవర్గాన్ని నియమించాలని ఫిబ్రవరి 16 నుంచి 20 వరకుజాతర జరుగుతుంది కాబట్టి జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వైద్యం మరుగుదొడ్లు పార్కింగ్ రవాణా వ్యవస్థని పటిష్టపరిచేటందుకు సీసీ కెమెరాలు సిసి రోడ్లు మౌలిక వసతులు కల్పనకు ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకొని నిధులు కేటాయించి యుద్ధప్రాతిపదికన పనులు జరిపించాలని స్థానిక అధికారులు స్థానిక నాయకులతో సమావేశం నిర్వహించి పెద్ద గట్టును అభివృద్ధి పరచాలని గొర్రెల పెంపకం దారుల సహకార సంఘాల నల్లగొండ జిల్లా కార్యదర్శి ఊరిబండి శ్రీనివాస్ యాదవ్ ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం గ్రామ అధ్యక్షుడు ఊరిబిండి సైదులు యాదవ్,తగుళ్ల వెంకన్న, మండల నాయకులు ఆవుల రవి యాదవ్, బొర్రాజు నాగరాజు యాదవ్,కొమ్ము నాగయ్య ఉరిబిండి నాగరాజు తగుల శివ యాదవ్ అశోక్ కునుకుంట్ల వెంకన్న లింగయ్య కొండయ్య వెంకన్న శంకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# జగిత్యాల వెలమ సంక్షేమ సంఘం 2025 క్యాలండర్ ఆవిష్కరణ...

## క్యాలెండరు ఆవిష్కరించిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్....

**జగిత్యాల టౌన్ డిసెంబర్ 29(తెలంగాణ వీణ )**

జగిత్యాల వెలమ సంక్షేమ మండలి జగిత్యాల ఆవరణలో ఈ రోజు 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ గారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అయిల్నేనీ సాగర్ రావు, ప్రధాన కార్యదర్శి వేణు గోపాల్ రావు, కోశాధికారి కృష్ణారావు మాజీ అధ్యక్షులు రాజేశ్వరరావు,వొద్దినేని పురుషోత్తం రావు,ముప్పాళ్ళ రాంచందర్ రావు, యాచామనేని వెంకటేశ్వర రావు,సలహా మండలి సభ్యులు కొలుగూరి దామోదర్ రావు,కార్యవర్గ సభ్యులు,వెలమ సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ గారు మాట్లాడుతూ నూతన సంవత్సరంలో అందరూ సుఖశాంతులతో వుండాలని , తన సహాయం వెలమ సంక్షేమ మండలి కి ఎల్లపుడూ వుంటుందని తెలిపారు.అనంతరం జగిత్యాల వెలమ సంక్షేమ మండలి సభ్యులను మెన్నేని తిరుమల్ రావు మరియు వేణు గోపాల్ రావు (%దీవఎ% కాలేజీ ప్రిన్సిపాల్ )గార్లు సన్మానించారు



# సాయం చేద్దాం సహకరిద్దాం – ముందుకు పోదాం

## - అనుక్షణం అంకితభావంతో

## డిఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ......

## హుజూర్ నగర్ జిప్సీ అనాధ పిల్లల ఆశ్రమంలో పాప కొండపల్లి శ్రీ లక్ష్మీ పుట్టినరోజు వేడుకలు...

**హుజూర్ నగర్: తెలంగాణ వీణ**

లిఅనంతరం %ణూ=% ట్రస్ట్ చైర్మన్ దగ్గుపాటి బాబురావు మాట్లాడుతూ, కొండపల్లి ఉషా గోపి %ణ/ూ% కొండపల్లి శ్రీ లక్ష్మీ కూతురు పుట్టినరోజు అని కుటుంబ నాకు ఫోన్ చేసి మా కూతురు పుట్టినరోజు సందర్భంగా అనాధ పిల్లలకు బియ్యం పంపిణీ అని చెప్పడంతో వెంటనే జిప్సీ అనాధ పిల్లల ఆశ్రమం ఫౌండర్ ధన్ పాల్ గారికి ఫోన్ చేసి విషయం చెప్పడంతో వెంటనే వాళ్ళ కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లి 25 కేజీ బియ్యం ఇవ్వడం జరిగింది అనంతరం పాప తల్లిదండ్రులు మాట్లాడుతూ నా కూతురు పుట్టినరోజు ఈ చిన్నపిల్లల అనాధాశ్రమంలో జరుపుకోవడం మాకు చాలా సంతోషంగా ఉంది అని అన్నారు,దగ్గుపాటి బాబురావు మాట్లాడుతూ చిన్నపిల్లలు దేవునితో సమానమని అంటారు కదా. మరి ఈ చిన్నపిల్లల పట్ల ఆ దేవునికి చిన్నచూపు ఎందుకో... ఏ దిక్కు లేని ఈ పసిపిల్లలు కూడా మన బిడ్డల లాంటివారే కదా. ఎందుకు అమ్మానాన్న లేని ఇలాంటి అనాధ పిల్లలపై కనికరం ఉండదు..పిల్లలు దైవంతో సమానము. పెద్దలు చిన్నలు మిత్రులు అందరూ ఆలోచించండి మన వంతుగా చేసే సహాయం ఇలాంటి అనాధ పిల్లలకు చేసే సాయం వాళ్లకి ఒక రోజు ఆకలి తీరుస్తుంది అన్నారు, ఈ కార్యక్రమంలో, బొల్లెద్దు అరుణ్ మరియు ఆశ్రమం పిల్లలు తదితరులు పాల్గొన్నారు

# నూతన సంవత్సర వేడుకలు ప్రజలకు ఇబ్బంది కలిగించిన

## శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు

## స్థానిక ఎస్సై ఎస్.కృష్ణయ్య

**తెలంగాణ వీణ యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో డిసెంబర్ 29**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆత్మకూరు యం మండలం నూతన సంవత్సర వేడుకల పేరుతో తోటి పౌరులకు అసౌకర్యం కలిగే విధంగా ప్రవర్తిస్తూ,శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆత్మకూర్ (ఎం) ఎస్.ఐ ఎస్.కృష్ణయ్య తెలిపారు.న్యూ ఇయర్ సందర్భంగా ప్రజా భద్రతను, గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని పోలీస్ శాఖ ప్రజలందరికీ ఒక ప్రత్యేక విజ్ఞప్తి చేస్తున్నది.నూతన సంవత్సరం రోజు ఏ కుటుంబం కూడా విషాదకర ఘటనతో ఆరంభం కాకుండా అన్ని జాగ్రతలు తీసుకోవాల్సిందిగా కోరుతున్నాము అని అన్నారు.ముఖ్యంగా తల్లిదండ్రులు తమ యుక్త వయసు పిల్లలకు,మరీ ముఖ్యంగా మైనర్ పిల్లలకు,బైకులు,కార్లను ఇస్తే.వారు ఆ వాహనాలను వేగంగా,నిర్లక్ష్యంగా లేక మద్యం,మత్తులో నడపడం వలన ప్రమాదాలు జరిగి జరిగే అవకాశం ఉంది.కావున ఈ విషయంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండి, సాధ్యమైనంత వరకు పిల్లలను కట్టడి చేసుకొవాలి.న్యూ ఇయర్ సందర్భంగా "డ్రంకెన్ డ్రైవింగ్ కేసులు నమోదు చేసేందుకు,అతివేగం,ప్రమాదకరంగా వాహనాలు నడిపేవారు, త్రిబుల్ రైడింగ్ నడిపే వారి కొరకు ప్రత్యేక బృందాలను కూడా ఏర్పాటు చేయడం జరుగుతున్నది.న్యూసెన్స్ చేసే వారిపై చర్యలు తీసుకోబడును.31వ తేదీ అర్ధరాత్రి ఒంటి గంట తర్వాత ఎవరైనా రోడ్లపై అనవసరంగా సంచరిస్తూ పౌరులను అసౌకర్యం కలిగే విధంగా తిరిగే వారిపై న్యూసెన్స్ కేసు బుక్ చేసి వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయి. ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించి తమ వేడుకలను అర్ధరాత్రి ఒంటిగంట లోపు పూర్తిచేసుకుని తమ తమ ఇళ్లకు వెళ్లాలని కోరుతున్నామని.

అంతేకాకుండా నూతన సంవత్సర వేడుకల పేరుతో ఎవరైనా బహిరంగ ప్రదేశాల్లో ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా రోడ్లపై న్యూసెన్స్ చేసినా,లేక ఈవ్ టీజింగ్ లాంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే వారిని అరెస్టు చేసి జైలుకు పంపడం జరుగుతుంది. నూతన సంవత్సర వేడుకలను శాంతియుతంగా ఆనందంగా జరుపుకోవాలని తెలిపారు.




G9 TV
తెలుగు
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
తెలుగు దినపత్రిక
విలేకరులు కావలెను
అతి కొద్ది కాలంలోనే ప్రజలకు ప్రజాప్రతినిధులకూ వారధి గా ప్రదర్శింపబడుతున్న
GS9TV కేబుల్ ఛానల్, తెలంగాణ వీణ తెలుగు దినపత్రికకు
అన్నీ జిల్లాల నుండె విలేకరులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి.
సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు
8328209811
9703024024

# మూసీ ఆక్రమణలపై చర్యలుంటాయి

## నివాస గృహాలు కూల్చం.. కమర్షియల్ నిర్మాణాలను కూల్చేస్తాం

## యజమానులకే కాదు.. కిరాయిదారులకూ నోటీసులిస్తాం

## కొందరు అధికారులపై చర్యలకు సిఫారసు చేస్తున్నాం

## త్వరలోనే హైడ్రా పోలీస్‌స్టేషన్, ఎఫ్ఎం రేడియో ఏర్పాటు

## కొత్త సంవత్సరంలో దూకుడుగా వెళ్తాం

## వార్షిక సమావేశంలో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్

సిటీబ్యూరో:మూసీ రివర్‌ఫ్రంట్ బోర్డుతో తమకు సంబంధం లేదని, అయినప్పటికీ మూసీ ఆక్రమణలపై చర్యలుంటాయని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ అన్నారు. నాలా వెడల్పులకు సంబంధించిన సమాచారం తీసుకుంటున్నామని , మూసీలో ఎక్కడెక్కడ ఆక్రమణలు జరిగాయో.. తమకు తెలిసిన చోట కూడా బిల్డర్స్‌కు చెప్పామని వారు తొలగించారని చెప్పారు. రాబోయే సంవత్సరంలో మూసీ ఆక్రమణలపై బిల్డర్స్‌ను ప్రాసిక్యూట్ చేస్తామని రంగనాథ్ అన్నారు. హైడ్రా ఏర్పడిన తర్వాత తమ పనితీరు, రాబోయే సంవత్సరంలో ఎలాంటి కార్యాచరణతో ముందుకెళ్తామన్న విషయాలపై శనివారం బుద్ధభవన్‌లోని హైడ్రా కార్యాలయంలో ఏవీ రంగనాథ్ మీడియాతో మాట్లాడారు. జూలై 19న హైడ్రా ఏర్పాటైందని, ఓఆర్ఆర్ లోపల 2వేల చదరపు కిలోమీటర్ల మేర హైడ్రా పరిధిలోకి వస్తుందని, తెలంగాణలో 35 శాతం జనాభా తమ పరిధిలో ఉంటారని రంగనాథ్ తెలిపారు.

# చేనేత సమస్యలపై రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయాలి

**తెలంగాణ వీణ మోత్కూరు మండలం డిసెంబర్ 29**

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలం ఈ నెల 30న చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే రౌండ్ టేబుల్ సమావేశం లో చేనేత నాయకులు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చెయ్యాలని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వనం శాంతి కూమార్ కోరారు. ఆయన మోత్కూర్ ప్రెస్ క్లబ్ లో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ పదిహేను రోజుల పాటు రాష్ట్రం లోని చేనేత కేంద్రాలలో సమస్యలపై అధ్యయన యాత్ర నిర్వహించి సమస్యలు తెలుకోవడతో పాటు ముఖ్యమంత్రి, చేనేతమంత్రి తుమ్మల నాగేశ్వరారావు లను కలసి సమస్యలు విన్నవించామని తెలిపారు.ఉపాధి కోల్పోతున్న చేనేత కార్మికుల ఆదుకోవాలని పరిశ్రమ పరిరక్షణ కోసం ఉద్యమ కార్యచరణ రూపొందించెందుకు జరిగే రౌండ్ టేబుల్ సమావేశనికి ముఖ్య నాయకులు హాజరు అవుతున్నందున చేనేత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయంవంతం చెయ్యాలని కోరారు.ఈ కార్యక్రమం లో చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు,రాష్ట్ర ఉపాధ్యక్షులు కూరపాటి రాములు పాల్గొన్నారు.




# సేవా రంగంలో ఆర్యవైశ్యులు ముందుంటారు -ఎమ్మెల్యే కుంభం

**తెలంగాణ వీణ వలిగొండ మండలం డిసెంబర్ 29**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం సేవా రంగంలో ఆర్యవైశ్యులు ముందుంటారని స్థానిక శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలకేంద్రంలోని దేవిశ్రీ గార్డెన్లో నిర్వహించిన వలిగొండ మండల, పట్టణ, యువజన ఆర్యవైశ్య సంఘాల నూతన కమిటీల ప్రమాణ స్వీకార మహోత్సవంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ సమాజంలో ఆర్యవైశ్యులు సమాజంలోని పేదలకు ఆర్థికంగా, సామాజికంగా సేవచేయటంలో ముందుంటారని, సమాజంలో ఆర్యవైశ్యులు వ్యాపార రంగంలోనే కాకుండా రాజకీయంగా ముందుకు రావాలని ఆయన అన్నారు. ఆర్యవైశ్యులు అన్ని రంగాలలో రాణించాలిఆర్యవైశ్యులు అన్ని రంగాలలో ముందుండాలని రాష్ట్ర ఆర్యవైశ్య సంగం అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ అన్నారు. ఆదివారం మండల, పట్టణ, యువజన సంఘాల ప్రమాణ స్వీకారమహోత్స్వరంలో పాల్గొని మండల కమిటీ అధ్యక్షులుగా బెలిద నాగేశ్వర్ ను, పట్టణ కమిటీ అధ్యక్షులుగా దోగిపర్తి సంతోష్ ను, యువజన కమిటీ అధ్యక్షునిగా రేగూరి అమరేందర్ తో పాటు వివిధ కమిటీల సభ్యులను పదవీ ప్రమాణ స్వీకారం చేయించి ఆయన మాట్లాడుతూ ఆర్యవైశ్యులు సేవా రంగంలో, వ్యాపార రంగంలోనే కాకుండా ఉద్యోగ పరంగా రాజకీయ పరంగా ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని అన్నారు. అనంతరం మండల ఆర్యవైశ్య సంగం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంగం జిల్లా అధ్యక్షులు మల్లాగారి శ్రీనివాస్, బేజిగం సంతోష్, నోముల నాగేష్ ,గౌరిశెట్టి అశోక్, చీకటిమల్ల వీణ, చీకటిమల్ల వెంకటేశ్వర్లు ,వివిధ మండలాల అధ్యక్షులు, వాకిటి అనంతరెడ్డి, పాశం సత్తిరెడ్డి, కుంభం విద్యాసాగర్ రెడ్డి , భీమా నాయక్ , కొమ్మిరెడ్డి నరేష్ రెడ్డి, బత్తిని సహదేవ్ గౌడ్ , కొండూరు భాస్కర్ గౌడ్ , ఐటి పాముల రవీంద్ర,బడుగు సత్యనారాయణ, బందారపు లింగస్వామి ,బోల సుదర్శన్ ,రాచకొండ కృష్ణ , బాల నరసింహ, రమణారెడ్డి, బత్తిని వరుణ్ గౌడ్, బత్తిని నగేష్ గౌడ్ , కొండూరు సాయి గౌడ్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# 45 ఏళ్లలో ఎన్నడూ ఇలాంటి ఘటనలు జరగలేవు.. పోలీసులకు సంధ్య థియేటర్ లేఖ

తొక్కిసలాట ఘటనపై పోలీసులు ఇచ్చిన నోటీసులకు సంధ్య థియేటర్ యాజమాన్యం సమాధానమిచ్చింది. ఆరు పేజీల లేఖను పోలీసులకు పంపించింది. థియేటర్ లైసెన్స్ ఎందుకు రద్దు చేయకూడదో వివరణ ఇవ్వాలని పోలీసులు ఇచ్చిన షోకాజ్ నోటీసులపై స్పందించింది. తమకు అన్ని అనుమతులు ఉన్నాయని తెలిపింది. గత 45 ఏళ్లుగా థియేటర్ నడుపుతున్నామని.. కానీ ఎన్నడూ ఇలాంటి ఘటన చోటు చేసుకోలేదని పేర్కొంది. గతంలో పలు సినిమాల విడుదల సమయంలోనూ చాలామంది హీరోలు థియేటర్‌కు వచ్చిన విషయాన్ని గుర్తు చేసింది.పుష్ప 2 ప్రీమియర్ షో సమయంలో 80 మంది థియేటర్ సిబ్బంది విధుల్లో ఉన్నారని తెలిపింది. ఈ నెల 4, 5వ తేదీల్లో థియేటర్ నిర్వహణను మైత్రీ మూవీస్ తీసుకుందని పేర్కొంది. తమ థియేటర్‌లో కార్లు, బైక్‌లకు ప్రత్యేక పార్కింగ్ ఉందని వివరించింది.



# సిద్దలింగేశ్వర పశ్చిమాద్రి సంస్థాన విరక్తమఠం నేరడగం వాల్ పోస్టర్లను బ్యానర్లను ఆవిష్కరించిన మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి





మక్తల్ శాసనసభ్యులు శ్రీ డాక్టర్ వాకిటి శ్రీహరి గారిని సన్మానించిన మఠం పీఠాధిపతి శ్రీ పంచమా సిద్ధలింగ స్వామి.

**మాగనూరు తెలంగాణ వీణ**

.మాగనూర్ మండల నేరడగం గ్రామంలో సిద్దలింగేశ్వర పశ్చిమాద్రి సంస్థాన విరక్తమఠం లో ఆదివారం 2025 మార్చ్ 16 17 18 జరుగును నేరడగం జాతర మహోత్సవ మరియు మూడవ సిద్ధలింగ స్వాముల 60వ పుణ్యారాధన షష్టబ్ది సమారంభ సందర్భంగా ఏర్పాటుచేసిన పరిశీలన సమీక్ష సమావేశంలో పాల్గొన్న మక్తల్ శాసనసభ్యులు శ్రీ డాక్టర్ వాకిటి శ్రీహరి

మఠం పీఠాధిపతి శ్రీ పంచమా సిద్ధ లింగ స్వాములు మాట్లాడుతూ శ్రీమఠం లో మార్చి 16 17 18 రోజు జరిగే ఉచిత సామూహిక వివాహాలు 1111 ముత్తయిదలకు వడి నింపే కార్యక్రమ గోశాల ఉద్ఘటన మరియు గోపూజ అనాధ శరణాలయ ప్రారంభోత్సవం రక్తదానశిబిరం ప్రవచనము గోపుర ఉద్ఘటనము కలసహారోనాము జాతర ఉత్సవాలు కార్యక్రమాల గురించి మాట్లాడాడు మక్తల్ శాసనసభ్యులు శ్రీ డాక్టర్ వాకిటి శ్రీహరి మాట్లాడుతూ స్వామి వారు చేపట్టిన కార్యక్రమాలు మనమందరం కలిసి దిగ్విజయంగా చేసుకుందాం మన ప్రాంతంలో నేరడగం మఠం ఒక ఆధ్యాత్మి క్షేత్రంగా నిలుస్తుంది. మార్చి నెలలో స్వాములవారు చెప్పినా కార్యక్రమానికి మూల భూత సౌకర్యంగా రవాణా సౌకర్యం నీటి సౌకర్యం విద్యుత్ అలంకార సౌకర్యం మిగతా సౌకర్యానికి సంపూర్ణంగా దానికి సంబంధించిన అధికారులతో మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని మనమందరం దిగ్విజంగా చేసుకుందాం మన బాధ్యత అని ఎమ్మెల్యే చెప్పడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో మక్తల్ మాజీ జడ్పీటీసీ లక్ష్మి రెడ్డి నేరడగం మాజీ సర్పంచ్ అశోక్ గౌడ్ మాగనూర్ మండల అధ్యక్షులు ఆనంద్ గౌడ్ నేరడగం విద్యాసాగర్అంజనేయులు గ్రామ పెద్దలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఐఎన్టియుసి జిల్లా నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**తెలంగాణ వీణ ఆలేరు మండలం డిసెంబర్ 29**

భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ ముఖ్య అనుబంధ సంఘం భారతదేశానికి స్వాతంత్రం రాకముందు కార్మికుల అవసరాల కోసం పుట్టిన కార్మిక సంఘం ఐఎన్టియుసి యాదాద్రి భువనగిరి జిల్లా 2025 నూతన క్యాలెండర్ ను ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వం విప్ బీర్ల ఐలయ్య ఆదివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఐఎన్టియుసి వర్కింగ్ ప్రెసిడెంట్ ఆలేటి అనిల్, ఆలేరు పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎజాస్,పట్టణ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ముదిగొండ శ్రీకాంత్, ఐ ఎన్ టి యు సి జిల్లా సెక్రెటరీ జక్కుల శ్రీనివాస్, సీనియర్ నాయకులు యాదగిరి, చంద్రం,లింగం, మజీద్,నాగరాజు,సిద్ధులు, వెంకటేష్ యాదగిరి, తదితరులు పాల్గొన్నారు



# వ్యవసాయ పనుల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

**తెలంగాణ వీణ మోత్కూరు మండలం డిసెంబర్ 29**

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలం తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ అడ్డగూడూరు మండలంలోని తన సొంత గ్రామం ధర్మారంలో తన వ్యవసాయ పొలంలో ట్రాక్టర్ తో పొలాన్ని దమ్ము చేసి పొలంలో ఎడ్ల బండి పై వరి నారు పంచి వేసి వ్యవసాయ కూలీలతో వరి నాట్లలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అందరితో కలిసి పని చేస్తుంటే చాలా సంతోషంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రజా పాలనలో రైతులకు వ్యవసాయం పండగాలా మారింది అన్నారు.



# పి ఆర్ టి యు టి ఎస్ క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ టీచర్స్ భవన్ మిగులు పనులు మంజూరుకి కృషి

**తెలంగాణ వీణ జగిత్యాల న్యూస్ (డిసెంబర్ 29):**

జగిత్యాల్ పట్టణ అభివృద్ధికి 100 కోట్లతో రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినమని అవి మంజూరు కాగానే అసంపూర్తిగా ఉన్న టీచర్స్ భవన్ కాంపౌండ్ వాల్ మిగతా పనులు పూర్తి చేస్తామని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనందరావు యాల్ల అమర్నాథ్ రెడ్డి అధ్యక్షతన జరిగిన పిఆర్టియు టిఎస్ 2025 క్యాలెండర్ ఆవిష్కరణలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ శాసనమండలి సభ్యులు సుధాకర్ రెడ్డి మంజూరు చేసిన టీచర్స్ భవన్ మిగులు పనులు పూర్తి చేస్తానని విద్యాభివృద్ధి కోసం జగిత్యాల జిల్లాకు కేంద్రీయ విద్యాలయం మరియు ఏకలవ్య పాఠశాల త్వరలోనే మంజూరు కాబోతున్నాయని వారన్నారు రాష్ట్రంలో అతిపెద్ద ఉపాధ్యాయ సంఘం అయినా పిఆర్టియు టీఎస్ అభ్యర్థి వంగ మహేందర్ రెడ్డి శాసనమండలి ఎన్నికల్లో మిగతా సంఘాలను కలుపుకొని పోటీ చేయాలని వారన్నారు జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ అడ్వాల జ్యోతి మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారానికి శాసనసభ్యులు రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించి సమస్యలు పరిష్కరించాలని వారి కోరారు ఈ కార్యక్రమంలో పిఆర్టియుటిఎస్ శాసనమండలి అధికార అభ్యర్థి వంగ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ గత కొంత కాలంగా పెండింగ్ లో ఉన్న జిపిఎఫ్ సరెండర్ మెడికల్ బిల్లుల మంజూరు చేపిస్తాని సిపిఎస్ రద్దు కొరకు ప్రయత్నిస్తాను 20 రోజులు నుండి సమ్మె చేస్తున్న సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగుల సమస్య పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరుపుతున్నామని వారన్నారు అనంతరం శాసనసభ్యులు 2025 క్యాలెండర్ ఆవిష్కరించారు అనంతరం ఈ మాసంలో పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులను శాసనసభ్యులు సన్మానించారు శాసనసభ్యులను మున్సిపల్ చైర్ పర్సన్ ను పి ఆర్ సి టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ సన్మానించారు ఈ కార్యక్రమంలో 2025 క్యాలెండర్ దాత ప్రవీణ్ చంద్ర మహిళా సభ్యులు జమున శశికళ అనిత చందన ప్రశాంతి శ్రీదేవి మండల జిల్లా రాష్ట్ర బాధ్యులు పాల్గొన్నారు




# వైభవంగా సుందరేశ్వర స్వామికి ఫలపంచామృతాభిషేకం

### భోలాశంకరుడైన సుందరేశ్వర స్వామికి పూజలు

### నిర్వహిస్తున్న ఆలయ ప్రధానార్చకులు పవనకృష్ణ శర్మ,

**కరీంనగర్ తెలంగాణ వీణ**

మాస శివరాత్రి సందర్భంగా ఆదివారం కరీంనగర్ మండలం నగునూర్ గ్రామంలోని పరివార సమేత దుర్గాభవానీ దేవాలయంలో ఆలయ ధర్మాధికారి పురాణం మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో భోలాశంకరుడైన సందరేశ్వర స్వామి వారలకు విశేష అభిషేకం, ఫలపంచామృతాభిషేకం, విశేష హారతి పూజ కార్యక్రమాలను ఆలయ ప్రధానార్చకులు పవనకృష్ణ శర్మ వైభవంగా నిర్వహించారు. ఈ పూజల్లో ఆలయ ఫౌండర్ చైర్మెన్ వంగళ లక్ష్మన్, ఆలయ కమిటి బాధ్యులు, భక్తులు పాల్గోన్నారు.







# అలా పిలవకండి..

## పవన్ అభిమానులకు 'ఓజీ' టీమ్ రిక్వెస్ట్



ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రీసెంట్‌గా తన అభిమానుల మీద అసహనం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ఆంధ్రప్రదేశ్‌లోని కడప రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గాలివీడు ఎంపీడీఓ జవహర్ బాబుని శనివారం పవన్ కళ్యాణ్ పరామర్శించిన విషయం తెలిసిందే. అనంతరం మీడియాతో మాట్లాడుతుండగా.. అతని అభిమానులు ఓజీ.. ఓజీ.. ఓజీ.. సీఎం.. సీఎం అని పిలవడం మొదలుపెట్టారు. దీంతో అసహనానికి గురైన పవన్ కళ్యాన్.. అభిమానులను ఉద్దేశించి.. మీకు ఎక్కడ ఏం స్లోగన్ ఇవ్వాలో కూడా తెలియకపోతే ఎలా అయ్యా.. పక్కకి వెళ్లండి అంటూ అసహ్యించుకున్నాడు. దీంతో ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అయితే ఈ విషయంపై తాజాగా ఓజీ టీం స్పందిస్తూ.. అభిమానులు ఓజీ అని పవన్‌ని పిలవద్దంటూ రిక్వెస్ట్ చేసింది.ఓజీ సినిమాపై మీరు చూపిస్తున్న అభిమానం, ప్రేమ మా అదృష్టంగా భావిస్తున్నాము. ఓజీ సినిమాను మీ ముందుకు తీసుకురావడానికి నిరంతరం పని చేస్తున్నాం. కానీ మీరు పవన్ కళ్యాణ్ గారు పొలిటికల్ సభలకు వెళ్లినప్పుడు, సమయం, సందర్భం చూడకుండా ఓజీ.. ఓజీ అని అరవడం, వారిని ఇబ్బంది పెట్టడం సరైంది కాదు. వారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రిగా రాష్ట్ర భవిష్యత్తు కోసం ఎంత కష్టపడుతున్నారో మనందరికీ తెలుసు. ఆ స్థానాన్ని, స్థాయిని గౌరవించడం మన కనీస బాధ్యత. అందుకని ఇంకొన్ని రోజులు ఓపికగా ఉందాం. 2025 ఓజీ పండుగ వైభవంగా నిలుస్తుందని మేము గట్టిగా నమ్ముతున్నాం అంటూ డీవీవీ ఎంటర్‌టైనమెంట్స్ రాసుకొచ్చింది.

# ఛిల్ అవుట్ మూడ్‌లో కాజల్ అగర్వాల్,



టాలీవుడ్ కలువ కండ్ల సుందరి కాజల్ అగర్వాల్ కు సోషల్ మీడియాలో ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. నెట్టింట చురుకుగా ఉండే ఈ భామ ఏదో ఒక అప్‌డేట్‌తో ఫాలోవర్లు, అభిమానుల్లో జోష్ నింపుతుంటుంది. తాజాగా నెట్టింట తన గర్ల్‌గ్యాంగ్‌తో సందడి చేసింది. మిల్కీ బ్యూటీ తమన్నా తన బాయ్‌ఫ్రెండ్ విజయ్ వర్మతో కలిసి టీంతో జాయిన్ అయిపోయింది.కాజల్ అగర్వాల్ భర్త గౌతమ్ కిచ్లూ కూడా ఈ గ్యాంగ్‌తో కలిసిపోయాడు. వీరంతా ఛిల్ అవుట్ మూడ్‌లో ఉన్న ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఇంతకీ వీరంతా కలిసి కనిపించడం వెనుక సీక్రెట్ ఏమై ఉంటుందనే కదా మీ డౌటు. ఫ్రెండ్స్ రీయూనియన్‌లో భాగంగా వీరంతా ఒక్క చోట కలిసి సందడి చేశారు. ఈ ఫొటోలు నెట్టింట రౌండప్ చేస్తున్నాయి. 2024కు గుడ్ బై చెప్పబోతున్న సందర్భంగా.. వీరంతా ఇయర్ ఎండ్ పార్టీని గ్రాండ్‌గా జరుపుకున్నట్టు స్టిల్స్ హింట్ ఇచ్చేస్తున్నాయి. ఇక మిగిలి ఉంది తమన్నా-విజయ్ వర్మ వెడ్డింగ్ అనౌన్స్‌మెంట్ అంటూ ఫొటోలు చూసిన కొందరు నెటిజన్లు చర్చించుకుంటున్నారు.



# విశ్వక్‌సేన్ మాస్ స్టైల్..

## లైలా నుంచి సోను మోడల్ వీడియో సాంగ్

టాలీవుడ్ యాక్టర్ విశ్వక్‌సేన్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. వీటిలో ఒకటి రామ్ నారాయణ్ (డెబ్యూ) దర్శకత్వం వహిస్తున్న %ుూ%12. లైలా టైటిల్‌తో వస్తున్న ఈ చిత్రం నుంచి ఇప్పటికే విడుదల చేసిన ఫస్ట్ లుక్ సినిమాపై ఆసక్తిని రేకెత్తిస్తుంది. ఇటీవలే విడుదల తేదీని ప్రకటిస్తూ కొత్త లుక్ కూడా విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో స్టైలిష్ గాగుల్స్‌లో డ్యుయల్ ప్యాంట్‌తో ట్రెండీగా కనిపిస్తూ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతున్నాడు.తాజాగా ఈ మూవీ నుంచి ఫస్ట్ సింగిల్ సోను మోడల్ వీడియో సాంగ్‌ను విడుదల చేశారు. నారాయణన్ రవిశంకర్, రేష్మ శ్యామ్ పాడారు. లియోన్ జేమ్స్ కంపోజ్ చేసిన ఈ పాటను విశ్వక్ సేన్ స్వయంగా రాయడం విశేషం. ఈ మూవీని వాలెంటైన్స్ డే సందర్భంగా ఫిబ్రవరి 14న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు.లైలా తొలి గులాబి న్యూఇయర్ 2025కు రాబోతుంది. ఈ వాలెంటైన్స్ డేకు ఎంటర్‌టైనింగ్ బ్లాస్ట్ ఉండబోతుందంటూ విడుదల చేసిన లుక్ నెట్టింట వైరల్ అవుతోంది. ఈ మూవీలో ఆకాంక్ష శర్మ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. తనిష్క్ బాగ్చి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.




# హ్యాపీ న్యూ ఇయర్'.. పూరి జగన్నాథ్ కొత్త పాడ్‌కాస్ట్



చీవష్‌ముతీ్రాశీఎఖ్షర్% ఎ అగ్ర దర్శకుడు పూరీ జగన్నాథ్ మరో కొత్త పాడ్ కాస్ట్‌తో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. పూరి మ్యూజింగ్స్ (%ూబతీఱ వీబంఱఅస్రం%) అనే ? పేరుతో పూరీ తన భావాలను వివిధ అంశాలపై మాట్లాడుతుంటాడు అన్న విషయం తెలిసిందే. ఈ విషయాలను యూట్యూబ్ వేదికగా అప్లోడ్ చేస్తూ ఉంటాడు. దీనికి ప్రేక్షకుల నుంచి కూడా మంచి ఆదరణ ఉంది. తాజాగా కొత్త ఏడాది సందర్భంగా.. హ్యాపీ న్యూ ఇయర్ (%నాప్రా్ రీజుజ్‌జూూ=%) అంటూ ప్రేక్షకుల ముందుకు వచ్చాడు.తన జీవితంలో ఉన్న కష్టాలు తట్టుకోలేక పాపం బాలరాజు కఠోర తపస్సు చేశాడు. బాలరాజు కఠోర తపస్సుకు ప్రత్యక్షమైన దేవుడు చిరాగ్గా ఏంటి అన్నట్టు బాలరాజు మోహం చూశాడు. స్వామి ఖర్చులు ఎక్కువయిపోయాయి. కోట్లు కావాలి. కాస్తా మీ దగ్గర డబ్బు ఏమైనా ఉంటే నా అకౌంట్‌లో డిపాజిట్ చేయారా అని బాలరాజు దేవుడిని అడుగుతాడు. నా దగ్గర క్యాష్ ఉండదు నాయనా బ్యాంక్ అకౌంట్ కూడా లేదు అని దేవుడు చెబుతాడు. పోనీ బంగారం డైమండ్స్ లాంటివి ఏమీ లేవా స్వామి అని బాలరాజు అడిగాడు. నీకు ఇస్తే అందరూ అడుగుతారమ్మా అందుకే దగ్గర పెట్టుకోలేదు అంటాడు దేవుడు. సరే అని చెప్పి నాకు ఆనందాన్ని ప్రసాదించు అన్నాడు.దీనికి దేవుడు సమాధానమిస్తూ.. సంతోషం అనేది నీ మానసిక స్థితిని బట్టి ఉంటది బాల.. నువ్వు రోజు లేని దాని గురించి ఏడుస్తుంటే ఇంకా ఆనందం ఎక్కడి నుంచి వస్తది అన్నాడు దేవుడు. అయితే నా జీవితంలో కష్టాలు అనేవి లేకుండా తీసేయ్ అంటాడు బాలరాజు. దేవుడు చెబుతూ.. అవి తీసేస్తే ఎలా.. కష్టాల తర్వాత కదా సుఖాలు వచ్చేలా మనం రూల్స్ రాసుకున్నాం. మరి సుఖం కావాలంటే కష్టాలు పడాల్సిందే అంటూ దేవుడు చెబుతాడు. దీనికి బాలరాజు.. ఓకే స్వామి నాకు తాగుడు ఎక్కువైపోయింది. మందు మానేసే లాగా చేయగలరా అంటూ అడుగుతాడు. దేవుడు చెబుతూ.. రేయ్ ఆ మందు మొదలు పెట్టింది నువ్వు. నేను కాదు నువ్వే మానేయాలి. అయితే స్వామి ఈ మధ్య అందరి మీద అరుస్తున్నాను కాస్త ఆ సహనం ప్రసాదించగలరా. అది నేను ఇవ్వాల్సిన పని లేదు బాలరాజు కష్టాలు పడి పడి నీకు సరదా తీరిపోతుంది. అప్పుడు ఆటోమేటిక్‌గా నీకు ఎక్కడ లేని సహనం వచ్చేస్తది డోంట్ వర్రీ అన్నాడు.ఓహో అలా అయితే నాకు జ్ఞానోదయం ప్రసాదించి బుద్ధుడిలా మార్చేయి స్వామి అని బాలరాజు అడుగుతాడు. దీనికి దేవుడు సమాధానమిస్తూ.. బుద్ధుడికి కూడా నేను ఇవ్వలేదు బాబు. కేవలం 49 రోజులు మెడిటేషన్ చేస్తే ఆయనకు జ్ఞానోదయం వచ్చేసింది. నువ్వు కూడా ట్రై చేయి పెద్ద పని ఏం కాదు అని దేవుడు చెబుతాడు. వద్దులే స్వామి అంత ఓపిక లేదు పోనీ ఈ కొత్త సంవత్సరం అయినా నా జీవితం మారుతుందా అని అడుగుతాడు బాలరాజు. నాయన ప్రతి రోజు సెలబ్రేట్ చేసుకోమని నీకుఇంత పొడుగు జీవితాన్ని ఇస్తే నువ్వు ఒక్క రోజు సెలబ్రేట్ చేసుకొని జీవితం మారుతుందా అని నన్ను అడిగితే ఎలా అని దేవుడు చెబుతాడు. దీంతో బాలరాజుకి పిచ్చిలేస్తుంది.మరి ఎవరిని అడగాలి.. ఏం అడిగినా ఇవ్వవు పైగా తిక్కతిక్క సమాధానాలు చెబుతున్నావు. అసలు నిన్ను ఎందుకు మొక్కాలి. అని అనగానే.. దేవుడు నిన్ను ఎవడు మొక్కమన్నాడురా నేను చెప్పానా.. అంటూ దేవుడు అంటాడు. దీంతో దేవుడు అలా అనేసరికి బాలరాజు చాలా కంగారుపడిపోతాడు. కోపం కంట్రోల్ చేసుకుంటూ దేవుడు ఇలా చెప్పాడు.నాకోసం ఇంత పెద్ద తపస్సు చేసావు. ఆ తపస్సు ఏదో నీ కోసం ఏడవచ్చు కదా అన్నీ నేనే వేస్తే ఇంక నువ్వు ఎందుకురా బేవకూఫ్ చేత కాకపోతే ప్యాకప్ చెప్పి పైకి వచ్చేయ్ అని దేవుడు చెప్పడంతో.. ఆ మాట విని బాలరాజు కంగుతిన్నాడు అప్పుడు దేవుడు చెబుతూ.. మళ్లీ చెబుతున్నా బాల.. నీకు అన్ని ఇచ్చాను.. ఇప్పుడు ఇంకో కొత్త సంవత్సరం కూడా ఇస్తున్నా వాడుకుంటే వాడుకో ఆడుకుంటే ఆడుకో.. తాగుతావో తందనలాడుతావో నీ ఇష్టం ప్రతి దానికి నన్ను పిలవద్దు హ్యాపీ న్యూ ఇయర్ అని బాలరాజు డిప్ప మీద కొట్టి చిటికలో మాయమైపోయాడు దేవుడు. అంటూ పూరి చెప్పుకొచ్చాడు.

Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med
Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written